ప్రజాశక్తి

మంగళవారం 29 ఆగష్టు 2023 8 పేజీలు

ప్రకాశం

బాపట్ల

విద్యుత్ అమరవీరులకు నివాళులర్పిస్తున్న సిపిఎం జిల్లా కార్యదర్శి హనీఫ్, నాయకులు

విద్యుత్ సంస్కరణల పేరుతో

ప్రజలపై భారాలు

- ప్రైవేటీకరణ విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలి
- విద్యుత్ అమరవీరులకు అదే ఘనమైన నివాళి
- సిపిఎం జిల్లా కార్యదర్శి హనీఫ్

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యుత్ సంస్కరణల పేరుతో నేడు ప్రజలపై భారాలు వేస్తున్నాయని సిపిఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్ విమర్శించారు. ప్రభుత్వాలు అమలు చేస్తున్న విద్యుత్ ప్రైవేటీకరణ విధానాలకు వ్యతిరేకంగా పోరాడటమే విద్యుత్ అమర వీరులకు అర్పించే ఘనమైన నివాళి అని పేర్కొన్నారు. ఆగష్టు 28న విద్యుత్ ▶ 3లో

పార్టీల గెలుపునకు

సంక్షేమ పథకాలే కీలకమా.?

- పార్టీల గెలుపునకు సంక్షేమ పథకాలే కీలకమా?
- వ్యక్తిగత లబ్ధే మేలు చేస్తుందని ప్రధాన పార్టీల భావన
- ప్రజల్లో వీటిపైనే ప్రచారాలు చేయాలని నేతలకు పిలుపు
- రెండో ప్రాధాన్యతగా మారిపోయిన అభివృద్ధి.. స్థానిక సమస్యలు



ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

'అధికారంలో ఉన్నప్పుడు ఎంత అభివృద్ధి చేసినా.. ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు ఓటుకు రూ.రెండు వేలు ఇవ్వక తప్పడం లేదు కదా? అలాంటప్పుడు అభివృద్ధి ఎంత చేసినా ఉపయోగం ఏముంది? జనం వ్యక్తిగతంగా తమకేమి వచ్చిందనేదే ఆలోచిస్తున్నారు? అలాంటి ధోరణి మంచికో..చెడుకో పెరిగింది' అనే చర్చ పార్టీల్లో నడుస్తోంది. ఇది సమర్ధనీయం కాకపోయినా ఇప్పుడు ఓటరు ఆలోచనాధోరణి పేరుతో పార్టీలు కూడా ఎజెండాలను మార్చుకుంటున్నాయి. ప్రధానంగా సంక్షేమ ఎజెండాకే ప్రాధాన్యత ఇచ్చే దిశగానే ప్రధాన పార్టీలు అడుగులు వేస్తున్నాయి.

ఇప్పటికే అధికారంలో ఉన్న వైసిపి గత ఎన్నికలకు ముందు నవ రత్నాల పేరుతో చేపట్టిన సంక్షేమ పథకాలను అధికారంలోకి రాగానే అమలుకు ప్రాధాన్యత ఇచ్చింది. వాటి అమలుకు సిఎం జగన్ కంకణం కట్టుకున్నారు. ఇందులో సందేహం లేదు. ఆయన్ను ఈ పథకాలే గట్టెక్కించాయా? నిజంగా ఎన్నికల్లో వీటిని నమ్మే జనం ఓట్లేశారా? అనే విషయంపై వైసిపిలో తర్జనభర్జన జరుగుతోంది. వాస్తవానికి వైసిపి అధికారంలోకి వచ్చాక సంక్షేమ పథకాల అమలు మొదలయ్యాకే వీటి ప్రాధాన్యత తెలిసింది. ముందుగా పథకాలు అంత ప్రాధాన్యతలో లేవు. జనంలో అందరిలాగే జగన్ కూడా చెప్పారనే భావనే ఉంది. చంద్రబాబు ఆఖరులో ఇచ్చిన పసుపుకుంకుమ కూడా పనిచేయలేదు కదా అనే చర్చలూ సాగాయి. ఇప్పుడు నిజంగా టిడిపి కూడా ఎన్నికల్లో లబ్ధి కోసం సంక్షేమ ఎజెండానే కీలకంగా ఎంచుకున్నట్లు కనిపిస్తోంది. 'బాబు ష్యూరిటీ-భవిష్యత్‌కు గ్యారెంటీ' పేరుతో ఆరు పథకాలను ▶ 2లో

రౌండ్‌టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న ఏపీ రైతుసంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య

రైతుల ఆత్మహత్యలు నివారించడంలో

మోడీ ప్రభుత్వం విఫలం

రౌండ్‌టేబుల్ సమావేశంలో వక్తలు

పైన ▲

మాట్లాడుతున్న యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెఎస్ఎస్ ప్రసాద్

పాత పెన్షన్‌ను పునరుద్ధరించాలి

- ఉపాధ్యాయులపై పని ఒత్తిడి తగ్గించాలి
- యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సమావేశం తీర్మానాలు

పైన ▲

ప్రజాశక్తి కి వార్షికోత్సవ శుభాకాంక్షలు

అక్షర సత్యాలతో.. అభ్యుదయ భావాలతో..
రాజకీయ దురుద్దేశాలకు దూరంగా.. ప్రజల పక్షపాతి గా..
వాస్తవాలను విశ్లేషిస్తూ.. చైతన్య దీపికగా..
ప్రతి అక్షరం ప్రజలపక్షం వహించే ప్రజాశక్తి 43 వసంతాలు
పూర్తి చేసుకుంటున్న శుభ సందర్భంగా వార్షికోత్సవ
శుభాకాంక్షలు తెలియజేస్తూ...

ప్రజాశక్తి అభిమాని
గిద్దలూరు (మం), ప్రకాశం జిల్లా.

ప్రజాశక్తి కి 43వ
వార్షికోత్సవ శుభాకాంక్షలు

అక్షర సత్యాలతో.. అభ్యుదయ భావాలతో...
అను నిత్యం ప్రజల పక్షం వహిస్తూ వాస్తవాలను విశ్లేషిస్తూ..
ప్రజా చైతన్య దీపికగా.. అక్షర సమరం సాగించే
ప్రజాశక్తి కి, విలేకరి మిత్రులకు
43 వ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ...

ది మార్కాపురం స్లేట్‌స్టోన్ మాన్యుఫ్యాక్చరర్స్
అండ్ ఎక్స్‌పోర్ట్స్ అసోసియేషన్
మార్కాపురం, ప్రకాశంజిల్లా.

సంక్షేమ పథకాలే కీలకమా.?

(మొదటిపేజీ తరువాయి)

తెరపైకి తెచ్చారు. వాటిని రానున్న 45 రోజుల పాటు జనంలోకి తీసుకుపోవాలని చంద్రబాబు ఆ పార్టీ ఎమ్మెల్యేలు, ఇన్‌ఛార్జులకు ఉపదేశించారు. అధికారంలోకి వచ్చాక 20 లక్షలు ఉద్యోగాలు.. రానివారికి నిరుద్యోగ భృతి.. బీసీలకు ప్రత్యేక రక్షణతో పాటు ప్రత్యేక సబ్‌ప్లాను, రైతులు, మహిళలకు చేపట్టబోయే పథకాలపై ప్రచారం చేయాలని సూచించారు. నిజంగానే టిడిపి కూడా సంక్షేమ ఎజెండాకే ప్రాధాన్యత ఇస్తుందా? ఇవ్వాల్సి వచ్చిందా? అనే చర్చ కూడా మొదలైంది. వైసిపి నేతలు కూడా తమ పథకాలను చంద్రబాబు కాపీ కొడుతున్నారంటూ పరోక్షంగానే విమర్శలు చేస్తున్నారు. ఇదంతా ఒకెత్తయితే వ్యక్తిగతంగా లబ్ధి పొందడానికి అలవాటు చేసిన వైసిపి అదే దారిని భవిష్యత్‌లోనూ ఎంచుకుంది. ఇప్పటికే సంక్షేమ ఎజెండాకే నిధులన్నీ కేటాయించడంపైనా తర్జనభర్జనలు సాగుతున్నాయి. అభివృద్ధితో పాటు మౌలిక సదుపాయాలు, ఉపాధి రంగాలు, పరిశ్రమలు వంటివి దెబ్బతిన్నాయనే చర్చ ఉంది. వ్యక్తిగత లబ్ధి చేకూర్చే సంక్షేమ పథకాల వల్ల ఎంత మేరకు వారి కుటుంబాల్లో పురోగతి ఉందనేదీ స్పష్టత లేదు. ఐదేళ్లలో నేరుగా ఇన్ని రూ.లక్షల కోట్లు ఖాతాల్లో వేశామనే వైసిపి ప్రభుత్వ ప్రచారానికి ఇటు తెలుగుదేశంలోనూ కలవరం మొదలైంది. అందుకే సంక్షేమ ఎజెండాకూ తెలుగుదేశం పార్టీ ఎంతో కొంతప్రాధాన్యత ఇవ్వాల్సిన పరిస్థితి వచ్చింది. వాటితో పాటు ఇటీవల పాదయాత్రలో లోకేష్ స్థానికంగా ఉన్న కొన్ని అంశాలకు ప్రాధాన్యత ఇచ్చారు. అభివృద్ధి, సమస్యలపై హామీల కన్నా ఆయన ఎమ్మెల్యేలపై చేసిన అవినీతి ఆరోపణలే జనంలోకి ఎక్కాయి. అవే చర్చకు తావిచ్చాయి. మిగతా రంగాలపై ఏం చెప్పినా నమ్మే పరిస్థితి కూడా లేదు. ఎందుకంటే పాలనలో ఉన్నపుడు ఇచ్చిన హామీలను అప్పుడే అమలులో పెట్టలేదు. కొన్ని తప్పిదాలు వెంటాడుతూనే ఉన్నాయి. వెలుగొండపైనా, ఇతర ప్రాజెక్టులు, దొనకొండ, కనిగిరి సెజ్‌లు, జిల్లా వెనుకబాటుతనం గుర్తింపు, ట్రిపుల్‌ఐటీ నిర్మాణం, రామాయపట్నం పోర్టులపై టిడిపి ఏం చేసిందనే చర్చ లేకపోలేదు. ఇప్పుడు అధికారంలో ఉన్న వైసిపి కేవలం సంక్షేమ ఎజెండాకే ప్రాధాన్యత ఇవ్వడం వల్ల ప్రస్తుతం జిల్లాలో వెలుగొండ ప్రాజెక్టుకు ప్రాధాన్యత లేకుండా పోయింది. దీన్ని నాలుగున్నరేళ్లుగా వైసిపి నాన్చుతూనే వచ్చింది. నిధుల సమస్య కూడా ఉంది. పోలిరెడ్డి ఎత్తిపోతల పథకం నిలిచిపోయింది. దానికి నిధులు కేటాయించలేదు. పాలేటిపాడు రిజర్వాయర్ అదేబాటలో ఉంది. ప్రాజెక్టుల విషయంలో రెండు పార్టీలూ ఒకే బాటలో ఉన్నాయి. వాటిని పూర్తిచేసినా ఓట్లు రాలవనే ఆలోచనలో ఉన్నారు. అందుకే వ్యక్తిగత పథకాలతో ఎన్నికల్లో గట్టెక్కాలనే ఆలోచనలోనే ఇప్పుడు ప్రధాన పార్టీలు ఉండటం ఎంత మేరకు శ్రేయస్కరమనేదీ చూడాలి. అభివృద్ధి, మౌలిక సదుపాయాలు, సంక్షేమం సమాంతరంగా సాగితేనే సమగ్రాభివృద్ధి సాధ్యమవుతుంది. ఆ దిశగా పార్టీలు అడుగులు వేయాల్సి ఉంది.

మృతుని కుటుంబానికి గ్రేస్ ఫౌండేషన్ వితరణ

ప్రజాశక్తి-భట్టిప్రోలు

మండలంలోని ఒరిగిపూడి గ్రామపంచాయతీ పరిధిలోని దాసరిపాలెం గ్రామానికి చెందిన చందోలు పెదబాబు సోమవారం విద్యుదాఘాతానికి గురై మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న గ్రేస్ ఫౌండేషన్ అధినేత కైతేపల్లి ఆయన మృతదేహానికి నివాళులర్పించి తన వంతు ఆర్థిక సాయంగా మట్టి ఖర్చుల నిమిత్తం రూ.5,000 అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు యన్నం సురేష్, కంభం సురేష్ తదితరులు ఉన్నారు.

ఆర్థిక సాయం అందజేస్తున్న షాలేమురాజు

దావా నోటీస్

మహారాజశ్రీ అద్దంకి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No.27/2019

కొణుదల మహేంద్రరెడ్డి ...... వాది

వర్సెస్

రావూరి వెంకటేశ్వర్లు ఉరప్ వెంకటేశ్వరరావు ..... ప్రతివాది

టు :
రావూరి వెంకటేశ్వర్లు ఉరప్ వెంకటేశ్వరరావు
తండ్రి సుబ్బయ్య ఉరప్ సుబ్బారావు
ముక్తేశ్వరం గ్రామం, బల్లికురవ మండలం,
బాపట్ల జిల్లా.

పై తెలిపిన దావాలో మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపినప్పటికి తీసుకోకుండా కాలయాపన చేస్తున్నందున ఈ నోటీసు ద్వారా తెలియజేయునది ఏమనగా పై నంబరు దావా తేది 15-9-2023 కి మీ నోటీసు నిమిత్తం వాయిదా అయి ఉన్నది. కావున మీరు తేది 15-9-2023 న ఉదయం గం 10.30 ని.లకు పై కోర్టు వారి ఎదుట స్వయముగా కానీ వకీల్ ద్వారా కానీ హాజరై ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమందు తీర్మానం చేయబడునని తెలియజేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వులు మేరకు //

అద్దంకి **ఇంటూరి హనుమంతరావు**
26-08-23 బి.కాం, బి.ఎల్,
వాది తరపు అడ్వకేట్,అద్దంకి

పేపర్ ప్రకటన

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఓఎస్ 31/2021

పగడాల వెంకటేశ్వర్లు ..... వాది

వర్సెస్

నక్క శ్రీనివాసులు ....ప్రతివాది

ప్రతివాది చిరునామా:
(ప్రతివాది) నక్క శ్రీనివాసులు తండ్రి నక్క వెంకటేశ్వర్లు, వయస్సు సుమారు 35సం॥లు, హిందూ, ప్రైవేటు ఎంప్లాయ్, అల్లినగరం గ్రామం, కొమరోలు పోస్టు& మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావాలో వాది దావా ప్లెంటు పరిహారం రాగోరి మీపై గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో దావా దాఖలు చేసినందున, సదరు దావాలో మీరు పై కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలుపుటకు వాయిదా 31వ తేదీ ఆగస్టు నెల 2023సం॥లో ఉన్నది. మీరు వాయిదా రోజు ఉదయం 10:30గంటలకు మీరు స్వయంగా గాని లేదా మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది. లేనిచో మీ పరోక్షమందు దావాను విమర్శించి తీర్మానించబడును.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వు మేరకు //

గిద్దలూరు **శ్రీ షేక్.యాసిన్‌బాషా**
తేది:28.08.2023 వాది తరుపు అడ్వకేట్స్
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.
సెల్ నెం.**9346513649**

IN THE COURT OF THE MOTOR ACCIDENT CLAIMS TRIBUNAL CUM IV ADDITIONAL DISTRICT JUDGE : TIRUPATI

M.V.O.P.NO.36 OF 2023

S.A. Mohan. ......Petitioner

Vs

P. Ananda kumar and others ....Respondants

Notice to Respndent No.2

To,
P. Chenchu Ramaiah,
S/o. Ramaiah, Plot No. 101,
Sri Sai Lakshmi Enclave, Ram Nagaar, 11 th line,
Ongole post and Mandal,
Prakasam District.
Sir,

The petitioner filed the petition Under sec. 166 (1) (a) of M.V. Act against the respondents for claiming compensation for the injuries sustained by the petitioner in a Moor Vehicle Accident on 07-09-2022 near R.C.Puram Junction on 150 by pass road, Tirupati. The said petition is stands posted to 26.09.2023 for your appearance. If you fails to appear on the said date, appropriate legal action would be taken against you by the Hon'ble court.

Note: Case posted to 26.09.2023

Sd/- K. Nagaraja Gupta, B.A., B.L.,
Sd/- P. Rochana, M.A., B.L.,
Advocates for the petitioners.

పేపర్ ప్రకటన

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఓ.ఎస్.నెం.311/2018

దేవిరెడ్డి సురేశ్‌కుమార్ .... వాది

వర్సెస్

ఎర్రగుడిస్వామిదాస్ .....ప్రతివాది

ప్రతివాది చిరునామా:
(ప్రతివాది) ఎర్రగుడి స్వామి దాస్ తండ్రి వై.రత్నం, వయస్సు సుమారు 55సం॥లు, క్రిష్టియన్, వృత్తి: కమర్షియల్ ఇన్స్పెక్టర్, డిఆర్ఎం ఆఫీస్ పని చేయుచున్నారు. 2వ అంతస్తు, కమర్షియల్ బ్రాంచి, గుంటూరు జిల్లా.

పై నెంబరు దావాలో వాది ప్లెంట్ పరిహారం రాగోరి మీపై గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో దావా దాఖలు చేసినందున, సదరు దావాలో మీరు పై కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలుపుటకు వాయిదా 29వ తేదీ ఆగస్టు నెల 2023సం॥లో ఉన్నది. మీరు వాయిదా రోజు ఉదయం 10:30గంటలకు మీరు స్వయంగా గాని లేదా మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది. లేనిచో మీ పరోక్షమునందు దావా విమర్శించి తీర్మానించబడును.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వు మేరకు //

గిద్దలూరు **శ్రీ షేక్.యాసిన్‌బాషా**
తేది:28.08.2023 **పిటిషనర్లు తరుపు అడ్వకేట్స్**
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.
సెల్ నెం.**9346513649**

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.NO :117/2021

పందరబోయిన గంగారావు ....వాది

వర్సస్

దాసరి దానం ..ప్రతివాది

To

ప్రతివాది చిరునామా
దాసరి దానం తండ్రి యోహాన్,
వయస్సు 45 సంవత్సరాలు,హిందూ, వ్యాపారం,
స్వస్థలం జెన్నువారి పల్లి గ్రామము, ఆదిమూర్తిపల్లి పోస్టు, గిద్దలూరు మండలము, ప్రకాశం జిల్లా.

ప్రస్తుత చిరునామా
R/H-B-68,MGR LAYOUT, 3వ క్రాస్,
మొదటి మెయిన్, బడవనే క్రాస్,
గణేష్ టెంపుల్ రోడ్, క్రిష్ణ మెడికల్ రోడ్ ఎదురుగా,
రూపాన అగ్రహార, బెంగళూరు - 560068

పై నెంబరు దావాలో వాది మీ నుండి పరిహారం రాగోరి పై దావా దాఖలు చేసినందున, సదరు దావాలో నీవు కోర్టుకు హాజరై ఆక్షేపణలు తెలుపుటకు తేదీ 30-08-2023న వాయిదా వుండినది. కావున నీవు వాయిదా రోజున ఉదయం 10-30 నిమిషాలకు నీవు స్వయంగా కానీ, లేదా నీ వకీలు ద్వారా గాని పై కోర్టులో హాజరై నీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది, లేనిచో నీ పరోక్షమందు సదరు దావాను విమర్శించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

గిద్దలూరు
తేదీ 27-08-2023 **ఇట్లు**
శ్రీ ఎ.తిరుమల ప్రసాద్,
వాది పరం అడ్వకేట్,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.
ఆంధ్ర ప్రదేశ్
సెల్ నెం. **9393442442**

లింక్ డాక్యుమెంట్స్ పోయినవి

ఒంగోలు సబ్ రిజిస్టర్ ఆఫీసులో రిజిస్టర్ కాబడిన లింక్ డాక్యుమెంట్ నెం 7761/ 2011 కొండా వెంకటేశ్వర్లు వగైరాలకు సంబంధిం చిన లింక్ డాక్యుమెంటు ఒంగోలు అంజయ్య రోడ్డు లో జిరాక్స్ తీసుకొనుటకు వెళ్ళగా పోయినది పై డాక్యుమెంట్లు ఎవరికైనా దొరికితే ఈ క్రింది ఫోన్ నెంబర్లు కు గాని తెలియజేయవలసిందిగా కోరుతున్నాను

ఇట్లు
కందర్భ రవికుమార్
సెల్ నెం. **9008919988**
9849367503

మహారాజశ్రీ పొదిలి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఓ.ఎస్. నెం:285/2021

షేక్ మహమ్మద్ రఫీ ... వాది

వర్సెస్

మేడా రామ ప్రతాప్ ... ప్రతివాది

టు,
మేడా రామ ప్రతాప్, వయసు 55 సంవత్సరాలు,
తండ్రి సత్యనారాయణ, వ్యాపారం,
వాసవి అపార్టుమెంట్స్, రథం రోడ్,
పొదిలి మండలం, ప్రకాశం జిల్లా.

దావా సమను

పై నెంబరు వాది దావా ప్రాంసరీ నోట్ల పరిహారమును రాబట్టే నిమిత్తం డిక్రీ కోరి నీ మీద దావాను పై వారి కోర్టులో దాఖలు చేయగా ప్రతివాది అయిన మీకు దావా సమను జారీ నిమిత్తము తేదీ: 31-08- 2023 నకు వాయిదా కలదు. సదరు తేదీన మీరు ఉదయం గం 10:30 ని.లకు పై వారి కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలుపవలసినది. లేనియెడల మీ పరోక్షమందు దావా తీర్మానం చేయుదరని తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా తేదీ:31-08-2023
పొదిలి తేదీ:28-08-2023 **ఇట్లు**
ముల్లా ఖాదర్ వలి,
వాది తరుపు అడ్వకేట్,
పొదిలి, ప్రకాశం జిల్లా.
సెల్ :**9704764886.**

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఓ.ఎస్.నెం.561/2022

బ్యాంక్ ఆఫ్ బరోడా (విజయ బ్యాంక్)
రిప్రజెంటెడ్ మై ఇట్స్ బ్రాంచి మేనేజర్, బేస్తవారిపేట బ్రాంచి ..... వాది

వర్సెస్

1) షేక్ కరిమున్నీసా బీ
2) షేక్ రజియాబి అలియాస్ రజియా ...... ప్రతివాదులు

టు,
షేక్ కరిమున్నీసాబీ భర్త షేక్ ఇక్బాల్ అహమ్మద్ ... 1వ ప్రతివాది
వయస్సు సుమారు 47సం॥లు, ముస్లిం,
నివాసం: డోర్.నెం.9-80బి, నెహ్రూనగర్, 4వ లైన్,
కంభం టౌన్, కంభం మండలం, ప్రకాశం జిల్లా.
ఆంధ్రప్రదేశ్.
షేక్ రజియాబీ అలియాస్ రజియా ... 2వ ప్రతివాది
భర్త షేక్ మాసుక్ రబ్బానీ, వయస్సు సుమారు 45సం॥లు, ముస్లిం,
నివాసం: డోర్.నెం.7106ఎ, కందులాపురం గ్రామం,
కంభం మండలం, ప్రకాశం జిల్లా. ఆంధ్రప్రదేశ్.

పై నెంబరు దావాలోని వాది నీ నుండి దావా బాకీ మొత్తము వగైరాలు రాగోరి దావాను దాఖలు చేసియున్నాడు. సదరు దావాలో నీకేమైన ఆక్షేపణలు ఉన్న యెడల మీరు మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో తేది :18-09-2023న ఉదయం10:30ని॥లకు స్వయంగా గాని లేదా నీ వకీలు గారి ద్వారా గాని హాజరై నీ ఆక్షేపణలు తెలుపుకోవలయును. లేనిచో నీ పరోక్షమందు దావాను విమర్శించి తీర్మానించబడునని తెలియజేయడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వు మేరకు //

గిద్దలూరు
తేది:28-08-2023 **శ్రీ పురాణం సుబ్రమణ్యం**
శ్రీ తురగా ఈశ్వర అంజనీకుమార్
వాదిపరం అడ్వకేట్స్
గిద్దలూరు.
సెల్ నెం.**9866882586**

పేపర్ ప్రకటన

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఐ.ఎ 80/2019

ఎన్

ఓ.ఎస్.నెం.311/2018

దేవిరెడ్డి సురేశ్‌కుమార్ ...... పిటిషనరూ

వర్సెస్

ఎర్రగుడిస్వామిదాస్ ....రెస్పాండెంట్

రెస్పాండెంట్ల చిరునామాలు:
రెస్పాండెంట్) ఎర్రగుడి స్వామి దాస్
తండ్రి వై.రత్నం, వయస్సు సుమారు
55సం॥లు, క్రిష్టియన్,నంద్యాల టౌన్ &
మండలం, నివాసి, కర్నూలు జిల్లా.

పై నెంబరు పిటిషన్‌లో వాది పిటిషన్ పరిహారం రాగోరి మీపై గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో పిటిషన్ దాఖలు చేసినందున, సదరు పిటిషన్‌లో మీరు పై కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలుపుటకు వాయిదా 29వ తేదీ ఆగస్టు నెల 2023సం॥లో ఉన్నది. మీరు వాయిదా రోజు ఉదయం 10:30గంటలకు మీరు స్వయంగా గాని లేదా మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది. లేనిచో మీ పరోక్షమునందు పిటిషను విమర్శించి తీర్మానించబడును.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వు మేరకు //

గిద్దలూరు **శ్రీ షేక్.యాసిన్‌బాషా**
తేది:28-08-2023 **పిటిషనర్లు తరుపు అడ్వకేట్స్**
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.
సెల్ నెం.**9346513649**

పేపర్ ప్రకటన

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఓఎస్ 87/2021

కాల్వ దేవరాజు ..... వాది

వర్సెస్

కాల్వ రుతమ్మ మరియు పది మంది ...ప్రతివాదులు

ప్రతివాది చిరునామా:
1వ (ప్రతివాది) కాల్వ రుతమ్మ భర్త లేటు దేవసహాయం, కాల్వ శామ్యూల్ యొక్క కోడలు, వయస్సు సుమారు 60సం॥లు, హిందూ, మాదిగ, వ్యవసాయము, నివాసం పొదలకుంటపల్లి గ్రామం & పోస్టు, గిద్దలూరు మండలం, ప్రకాశం జిల్లా.
2వ (ప్రతివాది) కాల్వ నయోమి భర్త లేటు విజయ్ భాస్కర్, దేవసహాయం యొక్క కోడలు, వయస్సు సుమారు 40సం॥లు, హిందూ, మాదిగ, వ్యవసాయము, నివాసం పొదలకుంటపల్లి గ్రామం & పోస్టు, గిద్దలూరు మండలం, ప్రకాశం జిల్లా.
3వ (ప్రతివాది) కాల్వ ఇమానేల్ తండ్రి లేటు విజయ్ భాస్కర్, శామ్యూల్ యొక్క మనువడు, వయస్సు సుమారు 22సం॥లు, హిందూ, మాదిగ, స్టూడెంట్, నివాసం పొదలకుంటపల్లి గ్రామం & పోస్టు, గిద్దలూరు మండలం, ప్రకాశం జిల్లా.
4వ (ప్రతివాది) కాల్వ నిషే తండ్రి లేటు విజయ్ భాస్కర్, శామ్యూల్ యొక్క మనవరాలు, వయస్సు సుమారు 20సం॥లు, హిందూ, మాదిగ, స్టూడెంట్, నివాసం పొదలకుంటపల్లి గ్రామం & పోస్టు, గిద్దలూరు మండలం, ప్రకాశం జిల్లా.
5వ (ప్రతివాది) కాల్వ యోహన్ తండ్రి లేటు విజయ్ భాస్కర్, శామ్యూల్ యొక్క మనవడు, వయస్సు సుమారు 32సం॥లు, హిందూ, మాదిగ, ఉద్యోగి, నివాసం పొదలకుంటపల్లి గ్రామం & పోస్టు, గిద్దలూరు మండలం, ప్రకాశం జిల్లా.
9వ (ప్రతివాది) కాల్వ కుమారి తండ్రి లేటు బాలయ్య, శామ్యూల్ యొక్క మనవరాలు, భర్త ఆగెపోగుమాదైయ్య, వయస్సు సుమారు 32సం॥లు, హిందూ, మాదిగ, వ్యవసాయం, నివాసం పొదలకుంటపల్లి గ్రామం & పోస్టు, గిద్దలూరు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావాలో వాది దావా ప్లెంటు పరిహారం రాగోరి మీపై గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో దావా దాఖలు చేసినందున, సదరు దావాలో మీరు పై కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలుపుటకు వాయిదా 29వ తేదీ ఆగస్టు నెల 2023సం॥లో ఉన్నది. మీరు వాయిదా రోజు ఉదయం 10:30గంటలకు మీరు స్వయంగా గాని లేదా మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది. లేనిచో మీ పరోక్షమందు దావాను విమర్శించి తీర్మానించబడును.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వు మేరకు //

గిద్దలూరు **శ్రీ షేక్.యాసిన్‌బాషా**
తేది:28-08-2023 వాది తరుపు అడ్వకేట్స్
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.
సెల్ నెం.**9346513649**

బాలికపై అత్యాచారం కేసులో నిందితుడికి యావజ్జీవం

ప్రజాశక్తి-వేటపాలెం

ఆరేళ్ల బాలికపై అత్యాచార యత్నానికి పాల్పడిన నిందితుడికి యావ జీవ కారాగార శిక్ష విధించినట్లు ఎస్పీ వకుల్ జిందాల్ సోమవారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. కేసు పూర్వపరాలలో నికి వెళితే..... మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామానికి చెందిన బాధితురాలి అమ్మమ్మ యాటగిరి భారతి ఫిర్యాదు మేరకు 2017లో వేటపాలెం పోలీస్ స్టేషన్లో పోక్సో కేసు నమోదు అయింది బాధితురాలు అయిన బాలిక ఇంట్లో ఒంటరిగా ఉండటాన్ని గమనించి అదే ప్రాంతానికి చెందిన ప్రక్క ఇంటి నిందితుడు వాయల పోలయ్య లైంగిక దాడి జరిపినట్లు రుజువు కావడంతో అప్పటి చీరాల డిఎస్పి ప్రేమ కాజల్ ఆదేశాల మేరకు వేటపాలెం ఎస్సై వి కష్ణయ్య కేసు నమోదు చేసి విచారణ జరిపి సంబంధిత కోర్టుకు హాజరుపరిచారు.ఒంగోలు ఫోక్ షో అడిషనల్ జడ్జి ఎంవి సోమశేఖర్ నిందితుడు వాయిల పోలయ్యకు ఫోక్సు ఎస్సీ ఎస్టీ మైనర్ బాలికలపై లైంగిక దాడి కేసులో యావ జీవ కారాగార శిక్ష, నాలుగు వేల రూపాయల జరిమానా ఏకకాలంలో శిక్షలు అమలు అయ్యేలా తీర్పు చెప్పారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ మాట్లాడుతూ మహిళలపై, బాలికలపైనా నేరాలకు పాల్పడిన వారికి కఠినమైన శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర డిజిపి సూచించారన్నారు. వారి సూచనల మేరకు జిల్లాలోని పోలీస్ శాఖ కోర్ట్ ట్రయిల్ మోనిటరింగ్ విధానం అమలుచేస్తున్నట్లు, మహిళ సంబంధిత కేసులపై ప్రత్యేక దష్టి సారించి ఆ కేసులలో నేరస్తులకు శిక్షలు పడే విధంగా కష చేస్తుందని తెలిపారు. కేసు దర్యాప్తులో భాగంగా ముద్దాయిని అరెస్ట్ చేసి, బాధిత మైనర్ బాలిక ను ఆసుపత్రికి పంపించి మరియు సేకరించిన సాక్షదారాలు కోర్టు వారికి సమర్పించి, సదరు ముద్దాయికి శిక్ష పడేలా చర్యలు తీసుకున్న పోలీస్ అధికారులను, కోర్ట్ మానిటరింగ్ సిబ్బంది పీపీ, జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

పురస్కారం అందుకుంటున్న రమణానాయక్

రమణానాయక్‌కు జాతీయ సేవారత్న పురస్కారం

ప్రజాశక్తి -ఒంగోలు కలెక్టరేట్

కెబిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాతీయ సేవా రత్న పురస్కారానికి ఒంగోలు జిజిహెచ్‌లో సిసిగా విధులు నిర్వహిస్తున్న ఎం.రమణానాయక్ ఎంపికయ్యారు. అఖిల భారత ఎస్‌జిఒ సంక్షేమ సంఘం, కెబిఆర్ ఫౌండేషన్ ఐదో వార్షికోత్సవం సందర్భంగా ఈ పురస్కారానికి రమణానాయక్‌ను ఎంపిక చేశారు. గుంటూరులో జరిగిన వార్షికోత్సవ కార్యక్రమంలో గుంటూరు ఎమ్మెల్యే మద్దాళి గిరిధర్‌రావు, మేయర్ షేక్ సజీలా, కెబిఆర్ ఫౌండేషన్ ఛైర్మన్ కొండవీటి బాలరాజు ద్వారా పురస్కారాన్ని రమణానాయక్‌కు అందజేశారు. ఈ సందర్భంగా రమణానాయక్‌ను జిజిహెచ్ వైద్యులు, సిబ్బంది అభినందించారు.

విద్యాదీవెన చెక్కును అందజేస్తున్న దృశ్యం

తల్లుల ఖాతాల్లో రూ.5.15 కోట్లు జమ

ప్రజాశక్తి-కొండపి

కొండపి నియోజకవర్గంలోని ఎస్సీ, ఎస్టీ, బిసి మైనారిటీ చెందిన విద్యార్థుల తల్లుల ఖాతాలో రూ.5.15కోట్లు జమ చేయడం జరిగిందని కొండపి ఏఎస్‌డబ్ల్యూ అధికారి యు.దానయ్య తెలిపారు. సోమవారం కొండపిలోని స్థానిక మండల అభివృద్ధి కార్యాలయంలో జగనన్న విద్యా దీవెన మూడో విడత నగదు చెక్కును తల్లులకు అందజేశారు. ఈ సందర్భంగా దానయ్య మాట్లాడుతూ కొండపి నియోజకవర్గంలో పరిధిలోని ఆరు మండలాల్లో ఐటిఐ, డిగ్రీ, ఇంజనీరింగ్ చదువుతున్న వారు 6473 మంది విద్యార్థులు ఉన్నారని, ఆ విద్యార్థులకు సంబంధించిన 5859 మంది తల్లుల ఖాతాలో జగనన్న విద్యా దీవెన మూడో విడత నగదు జమ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సోషల్ వెల్ఫేర్ సిబ్బంది, ఆరు మండలాల కళాశాల విద్యార్థులు, తల్లులు పాల్గొన్నారు.

నారాయణ స్వామి ఆలయ ఆదాయం రూ.2.30 లక్షలు

సిఎస్ పురంరూరల్: ప్రముఖ పుణ్యక్షేత్రమైన మెట్టపాలెం నారాయణస్వామి వారి ఆలయానికి ఆదివారం రూ.2.30లక్షలు ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి జి రమణారెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్వామివారి దర్శనం టికెట్లు అమ్మకం ద్వారా రూ 92,210, లడ్డు ప్రసాదం అమ్మకం ద్వారా రూ 30,260, స్వామివారి ఆలయం వద్ద నిర్వహిస్తున్న శాశ్వత అన్నదాన పథకం నిర్వహణకు దాతలు ఇచ్చిన విరాళాలు రూ 83,180, ఆలయ మహాప్రాకారం నిర్మాణానికి దాతలు ఇచ్చిన విరాళాలు రూ.10 వేలు, ఇతర విరాళాలు రూ 12వేలు, ఉచిత ప్రసాదానికి రూ.2,500 విరాళాలు వచ్చినట్లు చెప్పారు. ఇందులో శాశ్వత అన్నదాన పథకం నిర్వహణకు వివిధ గ్రామాల నుంచి పలువురు రూ.50,156లు విరాళాలు వచ్చినట్లు రమణారెడ్డి తెలిపారు.

తెలుగుభాష ఖ్యాతిని దశదిశలా చాటాలి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

తెలుగుభాష ఖ్యాతిని దశదిశలా చాటాలని నవ్యాంధ్ర రాష్ట్ర రచయిత్రుల సంఘం గౌరవాధ్యక్షురాలు తేళ్ల అరుణ కోరారు. కళామిత్రమండలి(తెలుగు లోగిలి)సంస్థ ఆధ్వర్యంలో తెలుగు భాషా దినోత్సవ వేడుకల్ని ఒంగోలు, నారాయణ పబ్లిక్ స్కూల్ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభకు సంస్థ అధ్యక్షులు డాక్టర్ నూనె అంకమ్మరావు అధ్యక్షత వహించి మాట్లాడారు. వ్యవహారిక భాషోద్యమ పితామహుడు గిడుగు రామ్మూర్తి పంతులు జయంతిని తెలుగు భాషా దినోత్సవంగా జరుపుకోవడం చాలా ముదావహం అన్నారు. గౌరవ అతిథులుగా శ్రీకష్ణ దేవరాయ సాహిత్య సాంస్కతిక సేవా సమితి అధ్యక్షుడు కుర్రా ప్రసాద్‌బాబు, మిడసల మల్లికార్జునరావు, యు.వి.రత్నం, పిన్ని వెంకటేశ్వర్లు, బీరం అరుణ ప్రసంగించారు. ఈ సందర్భంగా పలువురు పాత్రికేయులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమానికి ఒరుగంటి ప్రసాద్ సహకారం అందించారు.

సభలో మాట్లాడుతున్న కళామిత్ర మండలి సంస్థ అధ్యక్షులు అంకమ్మరావు

డిగ్రీ కళాశాలను సందర్శించిన మున్సిపల్ ఛైర్మన్

కళాశాల ప్రిన్సిపల్‌తో మాట్లాడుతున్న మున్సిపల్ ఛైర్మన్ గఫార్

ప్రజాశక్తి -కనిగిరి

కనిగిరి పట్టణంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను మున్సిపల్ ఛైర్మన్ అబ్దుల్ గఫార్ సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ ఉషారాణితో డిగ్రీ కళాశాల అభివద్ధికి ప్రణాళికలు తయారు చేయాలని కోరారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ డిగ్రీ కళాశాల పేద విద్యార్థులకు ఒక వరమని, ఒక్క రూపాయి కూడా ఖర్చు లేకుండా నాణ్యమైన విద్యను విద్యార్థులు పొందుతున్నారన్నారు. అలాగే కళాశాలలో డాక్టరేట్ పొందిన మంచి నైపుణ్యం కలిగిన లెక్చరర్స్, నాక్ గుర్తింపు కూడా కలిగి ఉండి త్వరలో నాక్ కమిటీ కూడా కళాశాలను పరిశీలన చేసి గ్రేడ్ సర్టిఫికెట్ మంజూరు చేసే అవకాశం ఉందని తెలియజేశారు. త్వరలో శాసనసభ్యుల సహకారంతో రాష్ట్ర శాఖ కమిషనర్‌ను, రాష్ట్ర విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణను సంప్రదించి త్వరగా సైన్స్ కోర్సులు మరియు సరిపడా సిబ్బంది నియామకం గురించి వారి దష్టికి తీసుకుని వెళ్లి కళాశాల అభివద్ధి కొరకు నిరంతరం పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ ఉషారాణి, లెక్చరర్స్ డాక్టర్ బాలకష్ణ, డాక్టర్ మాలకొండయ్య , డాక్టర్ జయకుమారి, డాక్టర్ శ్రీనివాసులు, డాక్టర్ సుబ్రహ్మణ్యం, డాక్టర్ రమేష్‌బాబు, గుడ్ హెల్ప్ సంస్థ డైరెక్టర్ రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సంస్కరణల పేరుతో ప్రజలపై భారాలు

(మొదటిపేజీ తరువాయి)

ఉద్యమ అమరవీరులు రామకష్ణ, విష్ణువర్ధన్‌రెడ్డి, బాలస్వామిల 23వ సంస్మరణ సభ సిపిఎం ఆధ్వర్యంలో సోమవారం స్థానిక సుందరయ్య భవన్‌లో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కంకణాల ఆంజనేయులు అధ్యక్షతన నిర్వహించారు. ముందుగా విద్యుత్ అమర వీరుల చిత్రపటాలకు సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు జాలా అంజయ్య పూలమాలలు వేసి.. నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్ మాట్లాడుతూ 2000 సంవత్సరంలో ఉమ్మడి రాష్ట్రంలో అప్పటి తెలుగుదేశ ప్రభుత్వ విద్యుత్ ప్రైవేటీకరణ విధానాలకు, విద్యుత్ ఛార్జీల పెంపుదలకు వ్యతిరేకంగా సిపిఎం, ఇతర వామపక్ష పార్టీలు, కాంగ్రెసు పార్టీ పెద్ద ఎత్తున పోరాటం చేశాయని గుర్తుచేశారు. వంద రోజుల పాటు జరిగిన విద్యుత్ పోరాటంలో చివరిగా ఆగష్టు 28న బషీర్‌బాగ్‌లో జరిగిన కాల్పుల్లో సిపిఎంకు చెందిన రామకష్ణ, విష్ణువర్ధన్‌రెడ్డి, కాంగ్రెసుకు చెందిన బాలస్వామి మరణించారని, అనేక మంది గాయపడ్డారని తెలిపారు. విద్యుత్ ఉద్యమ ప్రభావంతో తరువాత వచ్చిన ప్రభుత్వాలు విద్యుత్ ప్రయివేటీకరణకు, విద్యుత్ ఛార్జీలు పెంచడానికి సాహించలేదని తెలిపారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జివి కొండారెడ్డి మాట్లాడుతూ ఆగష్టు 28న బషీర్‌బాగ్ అమరవీరుల స్ఫూర్తితో నేటి విద్యుత్ ప్రయివేటీకరణ, ప్రజలపై భారాలు వేసే విద్యుత్ సంస్కరణలకు వ్యతిరేకంగా ప్రజలు ఉద్యమించాలని కోరారు. నేడు కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వం మొత్తం విద్యుత్ రంగాన్నే ప్రయివేటీకరించి కార్పొరేటర్లకు కట్టబెట్టేందుకు కేంద్ర విద్యుత్ చట్టానికి సవరణలు చేసిందని తెలిపారు. ఈ చట్టం వల్ల స్మార్ట్ మీటర్లు పెట్టి ప్రజలపై పెద్ద ఎత్తున భారాలు పడే ప్రమాదం ఉందని వివరించారు. ఉచిత విద్యుత్ లాంటి పథకాలు రైతాంగానికి, ఇతర పేదలకు క్రమేణా కనుమరుగవుతాయని తెలిపారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు షేక్ మాబు, చీకటి శ్రీనివాసరావు, నగర కార్యదర్శి జి.రమేష్, జిల్లా కమిటీ సభ్యులు కాలం సుబ్బారావు, కె రమాదేవి, పి.కల్పన, బి.రఘురాం, వి.బాలకోటయ్య, కెజి.మస్తాన్, పార్టీ నాయకులు గంధం నరసయ్య, టి.మహేష్, సయ్యద్ హుస్సేన్, నరసింహారావు, కె వెంకటేశ్వర్లు, ఎ బ్రహ్మయ్య, లక్కు తిరుపతయ్య, జి రవికుమార్, కె గురుస్వామి, ఎస్‌కె అమీర్, సిహెచ్ మోహన్ పాల్గొన్నారు.

పెట్రోల్ బంక్ సిబ్బందిపై తాగుబోతుల దాడి

గాయపడిన జగదీష్

ఒంగోలు క్రైం : పెట్రోల్ బంక్ సిబ్బందిపై ఇద్దరు తాగుబోతులు దాడి చేసిన ఘటన ఆదివారం రాత్రి స్థానిక కర్నూల్ రోడ్డులోని పెట్రోల్‌బంక్‌లో జరిగింది. కర్నూల్ రోడ్డులో ఉన్న బాబూరావు పెట్రోల్ బంక్‌కు ఆదివారం రాత్రి పూటుగా మద్యం సేవించిన ఇద్దరు వ్యక్తులు బైక్‌పై వచ్చారు. పెట్రోల్ పంప్ వద్ద ఉన్న ఇద్దరు సిబ్బందిలో ఒకరు భోజనానికి వెళ్లి ఉన్నారు. మరో యువకుడు రాయని జగదీష్ ఆఫీస్ రూమ్‌లో భోజనం చేస్తున్నారు. బైక్‌పై వచ్చిన వ్యక్తులు వెంటనే తమకు పెట్రోల్ కొట్టాలని గట్టిగా పిలిచారు. జగదీష్ భోజనం చేసి.. వచ్చేసరికి 'మేము పిలిచిన వెంటనే ఎందుకు రాలేదు.. నీ కోసం మేము వెయిట్ చేయాలా..?' అని దుర్భాషలాడుతూ.. వాళ్ల చేతికి ఉన్న కడియాలతో జగదీష్ ముఖంపై విచక్షణారహితంగా కొట్టి.. అక్కడి నుంచి వెళ్లిపోయారు. తాగుబోతుల దాడిలో జగదీష్ ముఖంపై తీవ్ర గాయాలయ్యాయి. కాసేపటికే అక్కడికి చేరుకున్న పెట్రోల్ బంక్ సిబ్బంది జగదీష్‌ను స్థానిక ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. దాడిపై తాలూకా పోలీసులకు బాధితుడు ఫిర్యాదు చేశాడు. తాలూకా సిఐ భక్తవత్సలరెడ్డి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

క్రైమ్ కాలమ్

లారీ నుంచి పడి డ్రైవర్ మృతి

టంగుటూరు : లారీపై నుంచి కింద పడి డ్రైవర్ మృతి చెందిన సంఘటన మండలంలోని తూర్పునాయుడుపాలెం గ్రామం పరిధిలో చోటు చేసుకుంది. టంగుటూరి ఎస్ఐ షేక్ ఖాదర్ బాషా తెలిపిన వివరాల మేరకు మద్దిపాడు మండలం అన్నంగి గ్రామానికి చెందిన తేళ్ల కోటేశ్వరరావు (38) లారీ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ఈ క్రమంలో పొగాకు లోడుతో లారీలో మైసూరు నుంచి పొగాకు లోడును తీసుకొని తూర్పునాయుడుపాలెం జాతీయ రహదారి ప్రక్కన గల ఆంజనేయ టుబాకో కంపెనీ వద్ద అన్ లోడ్ చేయాల్సి ఉంది. ఈ క్రమంలో తేళ్ల కోటేశ్వరరావు మరో డ్రైవర్‌తో కలిసి అన్ లోడ్ చేసేందుకు సమయం ఉండడంతో గత రాత్రి లారీ పైనున్న పొగాకు లోడ్ పైనే పడుకొని నిద్రపోయారు. వేకువ ఝామున నిద్రమత్తులో ఉన్న కోటేశ్వరరావు లారీపై నుండి క్రింద పడిపోయాడు. ప్రమాదంలో కోటేశ్వరరావు తలపై తీవ్రమైన రక్త గాయాలు కాగా అక్కడికక్కడే మృతి చెందినట్లు టుబాకో కంపెనీ సిబ్బంది తెలిపారు. సమాచారం అందుకున్న సింగరాయకొండ సిఐ దాచేపల్లి రంగనాథ్, టంగుటూరు ఎస్ఐ షేక్ ఖాదర్ బాషాలు సంఘటనా స్థలానికి వెళ్లి మృతదేహాన్ని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బజాజ్ ఇన్సూరెన్స్ కంపెనీ మేనేజర్, ఏజెంట్‌పై కేసు నమోదు

బాపట్ల : కేన్సర్ పేషెంట్ అయినా ఇన్సూరెన్స్ చేస్తామని నమ్మబలికి ఇన్సూరెన్స్ పాలసీ చేయించి పాలసీ హోల్డర్ మరణించాక క్యాన్సర్‌తో మరణించిన వారికి ఇన్సూరెన్స్ రాదని మాయ చేసిన గుంటూరు బజాజ్ అలియాంజ్ మేనేజర్, ఏజెంట్‌పై బాపట్ల పట్టణ పోలీసు సోమవారం కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ మహమ్మద్ రఫీ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. బాపట్ల పట్టణానికి చెందిన ఎండూరి రమేష్ భార్య మీనాక్షి క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నారు. క్యాన్సర్ పేషెంట్లకు కూడా ఇన్సూరెన్స్ చేస్తామని చెప్పి ఆమె పేరుపై రూ.2 లక్షల 20 వేలకు ఇన్సూరెన్స్ పాలసీ చేశారు. ఇన్సూరెన్స్ చేసిన రోజు నుంచి ఏదైనా జరిగితే క్లైమ్ వర్తిస్తుందని మీనాక్షి పేరుపై ఇన్సూరెన్స్ చేయించారు. మూడు నెలల క్రితం గుండెపోటుతో ఆమె చనిపోయారని ఆమె భర్త రమేష్ తెలిపారు. ఎంతకీ ఆమె పేరుపై పాలసీ క్లైమ్ కాకపోవడంతో మోసపోయామని గ్రహించి రమేష్ బాపట్ల పోలీసులను ఆశ్రయించారు. మేనేజరు, ఏజెంట్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

జీతాల పెంపు పట్ల హర్షం

ప్రజాశక్తి-బాపట్ల రూరల్

ఆంధ్రప్రదేశ్ పేదరిక నిర్మూలన సంస్థ ఉద్యోగుల జీతాలు 23 శాతం పెంచుతూ గౌరవ ముఖ్యమంత్రి జీవో నెంబర్ 64 విడుదల చేసినందుకుగాను బాపట్ల నియోజకవర్గ వైఎస్సార్ క్రాంతిపథం సిబ్బంది శాసనసభ్యులు కోన రఘుపతిని శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించి వారి ద్వారా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. సెర్ఫ్ సిబ్బంది ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోన రఘుపతి మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఉద్యోగుల సంక్షేమానికి పెద్దపీట వేస్తారని అన్నారు. వైఎస్సార్ క్రాంతిపథం ఏపిఎంలు, సీసీలు, సిబ్బంది పాల్గొన్నారు.

2,3 తేదీల్లో మంగళగిరిలో మెగా జాబ్ మేళా

ప్రజాశక్తి-బాపట్ల: భారత చైతన్య యువజన పార్టీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 2,3 తేదీల్లో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షులు ముప్పలనేని శ్రీనివాస రావు తెలిపారు. సోమవారం బాపట్లలో ఆయన స్వగృహంలో జాబ్ మేళా గోడ ప్రతులను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బీసీవైపి రాష్ట్ర నాయకులు బి రమేష్‌బాబు మాట్లాడారు. అర్హత ఎస్ఎస్‌సి ఇంటర్, ఐటిఐ, పాలిటెక్నిక్, డిగ్రీ, పీజీ, బిటెక్, ఎంబీఏ, ఎంసిఏ జీతం రూ.13 వేల నుంచి 1 లక్షా 50 వేలు వరకు అర్హతలను బట్టి జీతభత్యాలు నిర్ణయిస్తారన్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల్లో పలు ప్రాంతాల్లో నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారన్నారు. అభ్యర్థుల ఎంపిక హ్యాపీ రిసోర్స్, విజయవాడ-గుంటూరు హైవే మార్గంలో డిజిపి ఆఫీసు ఎదురుగా జరుగుతుందన్నారు. ఆన్‌లైన్‌లో WWW.BCYPARTY.ORG ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. రిజిస్ట్రేషన్ లేనివారు నేరుగా వేదిక వద్దకు రావచ్చని తెలిపారు. కార్యక్రమంలో పి ధనుంజయరావు, పి వెంకటేశ్వరరావు, కె ఫణీంద్రబాబు, పి శ్రీనివాసరావు, ఎన్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఓటర్ల సవరణల జాబితాపై కలెక్టర్ సమీక్ష

ప్రజాశక్తి-చెరుకుపల్లి: ఓటర్ల సవరణల జాబితాల తయారీలో ఎటువంటి వివాదాలకు తావు లేకుండా విచారణ జరిపి 2024 ఓటర్ల జాబితాను రూపొందించాలని జిల్లా కలెక్టర్ పి రంజిత్‌బాషా సిబ్బందిని ఆదేశించారు. సోమవారం చెరుకుపల్లి మండల పరిషత్ కార్యాలయంలో బూత్ లెవల్ అధికారులతో ఓటర్ల జాబితా సవరణపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఓటర్ల జాబితా తయారీ గురించి ఎటువంటి అపోహలకు తావివ్వకుండా విచారణ జరిపించాలని, జాబితా తయారీలో కచ్చితంగా విధానాన్ని పాటించి ఓటర్ల జాబితాని రూపొందించాలని ఆయన సిబ్బందిని ఆదేశించారు. రేపల్లె ఆర్డిఓ జె పార్థసారథి, తహశీల్దార్ బి వెంకటేశ్వర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

స్పందన అర్జీలు వెంటనే పరిష్కరించాలి: జెసి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా: స్పందన అర్జీలు వెంటనే పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ సిహెచ్ శ్రీధర్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని డిఆర్‌సి సమావేశం హాల్‌లో జాయింట్ కలెక్టర్ స్పందన కార్యక్రమం నిర్వహించారు. స్పందన కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన అర్జీలను గడువులోగా పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని అన్నారు.

నేలవాలిన విద్యుత్ స్తంభం

నేలకొరిగిన విద్యుత్ స్తంభాలు

ప్రజాశక్తి-నగరం: మండలంలో ఆదివారం రాత్రి వీచిన ఈదురు గాలులకు ఈదుపల్లి గ్రామంలో పలుచోట్ల పంట పొలాలలో విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. ఈదుపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ నుంచి పంట పొలాలలో వెళ్లే కరెంటు స్తంభాలు విద్యుత్ వైరులతో సహా స్తంభాలు నేలకొరిగి పంట పొలాలలో పడి ఉండటంతో ఆయా పొలాల రైతులు భయాందోళన చెందుతున్నారు. పంట పొలాలలో పడి ఉన్న విద్యుత్ స్తంభాలను తొలగించి మరమ్మతు పనులు చేయవలసిన విద్యుత్ శాఖ అధికారులు ఇప్పటి వరకు స్పందించకపోవడం పట్ల రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా విద్యుత్ శాఖ అధికారులు స్పందించి నేలకొరిగిన విద్యుత్ స్తంభాలకు మరమ్మతు పనులు చేయాలని రైతులు కోరుతున్నారు.

'బషీర్‌బాగ్' అమరవీరులకు నివాళి

ప్రజాశక్తి-బాపట్ల

బషీర్‌బాగ్ విద్యుత్తు పోరాటంలో అశువులు బాసిన అమరవీరుల చిత్రపటాలకు సోమవారం సిఐటియు ఆధ్వర్యంలో బాపట్ల పాత బస్టాండ్ ఆటోస్టాండ్ వద్ద నివాళు లర్పించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ మజుందార్ మాట్లాడుతూ 2000 సంవత్సరంలో చంద్రబాబు ప్రభుత్వం హయాంలో పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని జరిగిన ప్రజా పోరాటాన్ని అణిచివేసి ముగ్గురు కామ్రేడ్స్‌ను బలి తీసుకుందని అన్నారు. ఆనాడు విద్యుత్ పోరాటానికి దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి మద్దతు పలికారన్నారు. ప్రస్తుత జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం ప్రజలపై విపరీతమైన విద్యుత్ చార్జీల భారం మోపుతోందని అన్నారు. పెంచిన విద్యుత్ చార్జీలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిఐటియు పట్టణ కార్యదర్శి జె శామ్యూల్, సిఐటియు నాయకులు వాసు, బ్రహ్మం పాల్గొన్నారు.

రేపల్లె: విద్యుత్ ఉద్యమంలో 2000 సంవత్సరంలో పోలీసు కాల్పుల్లో చనిపోయిన అమరవీరులు రామకృష్ణ, విష్ణువర్ధన్‌రెడ్డి, బాలస్వామిలకు స్థానిక సీపీఎం కార్యాలయంలో పట్టణ కార్యదర్శి సీహెచ్ మణిలాల్ ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెరుగుతున్న విద్యుత్ భారాలకు నిరసనగా, విద్యుత్ అమరవీరుల దినోత్సవం స్ఫూర్తితో ప్రజలు ఉద్యమాల్లో ముందుకు రావాలని పిలుపు నిచ్చారు.

విద్యుత్ అమరవీరులకు నివాళులర్పిస్తున్న నాయకులు

ముందుగా విద్యుత్ అమరవీరుల చిత్రపటాలకి పూలమాలలతో నివాళి అర్పించారు. విద్యుత్ పోరాట అమరవీరుల త్యాగాలు వృథా కాలేదని, వారి పోరాట ఫలితంగా రాష్ట్రంలో ఏడేళ్ల పాటు విద్యుత్ చార్జీలు పెంచలేదని అన్నారు. మళ్లీ ఇప్పుడు రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం సర్దుబాటు చార్జీలు, ట్రూ అప్ చార్జీల పేరుతో దుర్మార్గంగా ఎప్పుడుపడితే అప్పుడు చార్జీలు పెంచుతోందని విమర్శించారు. వర్షాకాలంలో కూడా అప్రకటిత కోతలు విధిస్తూ ప్రజలను ఇబ్బంది పెడుతున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వ విద్యుత్ పాలసీపై సీపీఎంగా దేశవ్యాప్తంగా పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కె ఆశీర్వాదం, కెవి లక్ష్మణరావు, జె ధర్మరాజు, డి శ్రీనివాసరావు, సిహెచ్ ఆగస్టీన్ తదితరులు పాల్గొన్నారు.

ఇసుక తవ్వకాలతో

చెరువులుగా శివారు గ్రామాలు: నరేంద్రవర్మ

ప్రజాశక్తి-బాపట్ల

అక్రమ ఇసుక తవ్వకాలతో శివారు గ్రామాలు చెరువులుగా మారుతున్నాయని బాపట్ల నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ బాధ్యులు వేగేశన నరేంద్రవర్మ ఆరోపించారు. సోమవారం బాపట్ల పట్టణం కొత్తపాలెం శివారు కో ఆపరేటివ్ సొసైటీ భూముల్లో ఇసుక అక్రమ దందా జరుగుతున్న ప్రాంతాన్ని నరేంద్రవర్మ సందర్శించారు. అక్కడ జరుగుతున్న అక్రమ ఇసుక తవ్వకాలపై మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇసుక దందాలతో ఆ పార్టీ నాయకులు రూ.కోట్లు గడిస్తూ ప్రకృతిని సర్వనాశనం చేస్తున్నారని అన్నారు. బాపట్ల వైసీపీ నాయకులు రైతుల వద్ద నుంచి అక్రమంగా భూములు లాక్కుని ఇసుక వ్యాపారం చేయడం దారుణమన్నారు. ప్రకృతి వనరులు దోపిడీ జరుగుతుంటే అడ్డుకోవాల్సిన అధికారులు మామూళ్ల మత్తులో అధికార పార్టీకి ఊడిగం చేస్తున్నారన్నారు. ఈ ఇసుక దందా ఎమ్మెల్యే కోన రఘుపతి కనుసన్నల్లోనే జరుగుతుందని నరేంద్రవర్మ ఆరోపించారు. రాష్ట్రంలో జరుగుతున్న ఇసుక దందాపై తెలుగుదేశం పార్టీ పోరాటం కొనసాగిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు గొలపల శ్రీనివాసరావు, ముక్కామల సాంబశివరావు, కనుమూరి సాంబమూర్తిరాజు, కావూరి శ్రీనివాసరెడ్డి, ఇనగంటి గాంధీ, గుడిపల్లి సాంబశివరావు, ఫరీద్ మస్తాన్, వెంకట్రావు, మందపాటి అంద్రెయ, పరిశా రమేష్ గౌడ్, సూరగాని శేఖర్, మందపాటి ఆంద్రేయ, బొడ్డు గోవిందు, కుట్టుబోయిన రమేష్, అమృతరాజు, కుంచాల సుబ్రహ్మణ్యంరెడ్డి పాల్గొన్నారు.

ఇసుక తవ్వకాలతో చెరువులుగా మారిన భూములను పరిశీలిస్తున్న టిడిపి నాయకులు

ఇసుక అక్రమ తవ్వకాలను ఆపండి: ఆనందబాబు

కొల్లూరు: చంద్రబాబు ఆదేశాల మేరకు ఇసుక దోపిడీపై సత్యాగ్రహం పేరుతో కొల్లూరు మండల పరిధిలోని జువ్వలపాలెం చిలుమూరు గ్రామాలలో సోమవారం అక్రమ ఇసుక డంపింగ్ యార్డులను టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీ మంత్రి నక్కా ఆనంద బాబు పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి సందర్శించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్రమ క్వారీలపై కోర్టు ఆపమని ఆదేశాలు ఇచ్చినా ఇసుక రవాణా చేస్తున్నారని, మే నెలలో జేపీ సంస్థ గడువు పూర్తయినా ఇసుక రవాణా చేస్తున్నారని అన్నారు. ఇసుక తరలింపులకు అనుమతులు చూపాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ ప్రభుత్వంపై పోరాటంలో భాగంగా ఈరోజు ఇసుక ర్యాంపులు సందర్శించినట్లు తెలిపారు. వాటాలు తీసుకున్న ఏ ఒక్క అధికారినీ వదిలిపెట్టేది లేదని నక్కా ఆనందబాబు అన్నారు.

కష్టపడి చదివితే ఉజ్వల భవిష్యత్తు: కలెక్టర్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

కష్టపడి చదివితే మీ ఉజ్వల భవిష్యత్తు మీచేతుల్లోనే ఉంటుందని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా తెలిపారు. జగనన్న విద్యా దీవెన పథకం నగదు పంపిణీ కార్యక్రమాన్ని చిత్తూరు జిల్లా నగరిలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి బటన్ నొక్కి సోమవారం ప్రారంభించారు. కార్యక్రమాన్ని జిల్లాలో వీక్షించేలా అధికారులు ప్రత్యక్ష ప్రసారం నిర్వహించారు. జిల్లాలోని విద్యార్థులకు జిల్లా కలెక్టరు పి రంజిత్ బాషా, ఏపి లెజిస్లేటివ్ చీఫ్ విప్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, బాపట్ల శాసనసభ్యులు కోన రఘుపతి చేతుల మీదుగా స్థానిక స్పందన సమావేశ మందిరంలో నగదు పంపిణీ చేశారు. జిల్లాలో 28,484 మంది విద్యార్థులకు విద్యాదీవెన కింద 25,773 మంది విద్యార్థుల తల్లుల ఖాతాలకు రూ.23.39 కోట్ల నగదును ప్రభుత్వం జమ చేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్‌సి సంక్షేమ సాధికారత అధికారిణి జె రాజదెబోరా, బిసి సంక్షేమ శాఖ అధికారి కల్పన, విద్యార్థులు పాల్గొన్నారు.

దళారుల మాటలు నమ్మి మోసపోవద్దు: ఎస్పీ

ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి మోసం చేసే దళారుల మాటలు నమ్మి మోసపోవద్దని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ప్రజలకు సూచించారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ స్పందన కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి స్పందన కార్యక్రమానికి వచ్చిన ప్రజల నుంచి వినతులను స్వీకరించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ కొంతమంది స్వార్థపరులు వారి స్వార్థం కోసం నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇప్పిస్తామని ఆశ చూపి వారి నుంచి లక్షలలో డబ్బులు వసూలు చేసి మోసం చేస్తున్నారని అన్నారు. వారి మాయమాటలు నమ్మి ఎంతోమంది యువత మోసపోతున్నారన్నారు.

గడప గడపకూ కార్యక్రమంలో పాల్గొన్న మోపిదేవి వెంకటరమణ

జగన్ పాలనలో ప్రజలు సుభిక్షం: మోపిదేవి

ప్రజాశక్తి-నగరం

సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాలనలో రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉన్నారని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు అన్నారు. మండలంలోని ధూళిపూడి గ్రామంలో నిర్వహించిన గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎంపీ మోపిదేవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల లబ్ధిని ప్రజలకు వివరించారు. అలాగే ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే సీఎం వైఎస్ జగన్ లక్ష్యమని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని సీఎం జగన్ మోహన్ రెడ్డి నూటికి నూరు శాతం నెరవేర్చరని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ చింతల శ్రీకృష్ణయ్య, ఎంపిడిఓ చక్రపాణి, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, అధికారులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న నక్కలోళ్లు

ఇళ్ల స్థలాలు, పింఛన్లు ఇవ్వండి సారూ..

స్పందనలో నక్కలోళ్ల వినతి

ప్రజాశక్తి-బాపట్ల: తమకు ఇళ్లస్థలాలు, పింఛన్లు ఇవ్వాలని నక్కలోళ్లు స్పందనలో జెసికి వినతిపత్రం సమర్పించారు. యేళ్ల తరబడి వీధుల్లో నివాసం ఉంటూ చీరాల తహసీల్దార్ కార్యాలయం ఎదురు తోపుడు బండ్లపై అద్దాలు, ప్లాస్టిక్ సామాన్లు అమ్ముకుని జీవించే 18 నక్కలోళ్ల కుటుంబాలకు వితంతు వికలాంగుల పింఛన్లు మంజూరు చేయాలని కోరారు. దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో సోమవారం స్పందనలో జాయింట్ కలెక్టర్ చామకూరి శ్రీధర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా డిబిఆర్‌సి ఏరియా కోఆర్డినేటర్ వి భగవాన్‌దాస్ మాట్లాడారు. దీనిపై స్పందించిన జెసి అర్హులైన వారిని గుర్తించి సమస్యను పరిష్కరించాలని డిఆర్డిఏ పిడి, చీరాల మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించినట్లు భగవాన్‌దాస్ తెలిపారు. కార్యక్రమంలో దళిత, గిరిజన బడ్జెట్ వాచ్ జిల్లా చైర్మన్ దేవరపల్లి డేవిడ్ రాజు, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు గుదె రాజారావు పాల్గొన్నారు.

స్పందనలో జైభీం భారత్ పార్టీ వినతి

ప్రజాశక్తి-రేపల్లె: రేపల్లె నియోజకవర్గం చెరుకుపల్లి మండల కేంద్రం ఐలాండ్ సెంటర్లో 31 సంవత్సరాల క్రితం దళిత సంఘాలు, విద్యావంతులు, అంబేద్కర్ యువజన సంఘాలు అనేక పోరాటాలు చేసి నెలకొల్పిన అంబేద్కర్ విగ్రహాన్ని జాతీయ రహదారి పేరిట తొలగించాలని రెవెన్యూ, పోలీసు యంత్రాంగం నేషనల్ హైవే అధికారులు చేస్తున్న ప్రయత్నాలను రెవెన్యూ డివిజనల్ మేజిస్ట్రేట్ హోదాలో నిలుపుదల చేయించాలని రేపల్లె ఆర్డీఓ కార్యాలయంలో జరిగిన స్పందన కార్యక్రమంలో కార్యాలయ పాలనాధికారి జాన్ పీటర్‌కు జైభీం భారత్ పార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షులు దోవా రమేష్ రాంజీ, పార్లమెంటు నియోజకవర్గ కన్వీనర్ పెనుమల సుబ్బారావు మెమోరాండం సమర్పించారు. అంబేద్కర్ విగ్రహాన్ని యథాస్థానంలోనే కొనసాగడానికి కృషి చేయాలని కోరారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని ఆర్డీఓ కార్యాలయ పాలనాధికారి జాన్ పీటర్ తెలిపారు.

ఉప్పరపాలెం రైల్వే గేటు మూత

ప్రజాశక్తి-బాపట్ల: రైల్వే మూడో లైను పనులు జరుగుతున్న నేపథ్యంలో బాపట్ల పట్టణం-ఉప్పరపాలెం రైల్వే గేటును మంగళవారం మూసి ఉంచుతున్నట్లు సోమవారం రైల్వే అధికారులు తెలిపారు. బాపట్ల -ఉప్పరపాలెం 356 ఎల్‌సి గేటు వద్ద రైల్వే లైన్ పనులు, గేటు విస్తరణ పనులు జరుగుతున్నాయి. దీంతో ఈ గేటు ద్వారా వాహనాలు రాకపోకలు కొనసాగించడాన్ని నిలిపేస్తున్నట్లు వారు తెలిపారు.

వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి కృషి

ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్

ప్రజాశక్తి-దర్శి

దర్శి వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి నూతన కమిటీ కృషి చేయాలని దర్శి ఎమ్మెల్యే ఎమ్మెల్యే తెలిపారు. దర్శి వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ షేక్ షకీలా అమీన్‌ఖాన్, వైస్ చైర్మన్‌గా కండె గంగయ్యయాదవ్, డైరెక్టర్లు భవనం మురళీకృష్ణారెడ్డి, చెన్నంశెట్టి శ్రీనివాసరావు, అబ్బు నరసమ్మ, అడ్డగిరి వెంకట నారాయణ, అడుసుమల్లి రాజ్యం, గంజి వెంకటేశ్వరరెడ్డి, శాగం రోశమ్మ, లావునూరి సుబ్బులు, షేక్ రసూల్‌బాషా, షేక్ ఖాశిం నసీమా, దాసరి ఏలియా, ముక్తిపూడి జమీమా, దేవరకొండ వెంకటేశ్వర్లు, వేమిరెడ్డి చెన్నారెడ్డి సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు.వ్యవసాయ మార్కెట్ కమిటీ ఎఫ్ఎసి కార్యదర్శులు మస్తాన్ రావు, శ్రీనివాసరావు నూతన కమిటీ చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ మాట్లాడుతూ పార్టీ కోసం పనిచేసేవారికి ఎప్పుడు తన అండ ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు ప్రాధ్యానత ఇస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగానే మైనార్టీ కోటా కింద షేక్ షకీలాకు చైర్మన్, బిసి సామాజిక వర్గానికి గంగయ్యయాదవ్ వైస్‌చైర్మన్ పదవి ఇచ్చినట్లు తెలిపారు. తొలుత శివాలయం వద్ద రథం భద్రపరిచేందుకు నిర్మించిన నూతన భవనాన్ని ఎమ్మెల్యే వేణుగోపాల్ ప్రారంభించారు. ఆనంతరం స్థానిక ఎస్‌సి కాలనీలో గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ కుమ్మిత అంజిరెడ్డి, ఎంపిపిలు గోళ్లపాటి సుధారాణి, తాటికొండ శ్రీనివాసరావు, బెల్లం కోటేశ్వరమ్మ, సునీత బ్రహ్మానందరెడ్డి, వైసిపి మండల కన్వీనర్లు వెన్నపూస వెంకటరెడ్డి, నారపరెడ్డి, జడ్‌పిటిసి మారం వెంకటరెడ్డి, సుధాకర్, నాయకులు శ్రీకాంత్‌రెడ్డి, షేక్ సైదా, సానికొమ్ము తిరుపతిరెడ్డి, వేమిరెడ్డి చెన్నారెడ్డి, కొరివి ముసలయ్య, రామారావు, రామకృష్ణ, రసూల్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్

ఎంపిడిఒకు వినతి పత్రం అందజేస్తున్న కార్మికులు, నాయకులు

పారిశుధ్య కార్మికుల ధర్నా

ప్రజాశక్తి-దర్శి

పారిశుధ్య కార్మికులకు బకాయి వేతనాలు చెల్లించాలని కోరుతూ ఎంపిడిఒ కార్యాలయం వద్ద సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు దర్శి డివిజన్ కార్యదర్శి తాండవ రంగారావు మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులకు బకాయి వేతనాలు చెల్లించాలని కోరుతూ గత నాలుగు రోజులుగా తహశీల్దారు కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అయినప్పటికీ అధికారులు పట్టించు కోలేదన్నారు. జీతాలు రాక కార్మికులు దుర్భర జీవితాలు గడపుతున్నట్లు తెలిపారు. అనంతరం ఎంపిడిఒ కె.కుసుమకుమారి, తహశీల్దారు వెంకటేశ్వర్లుకు వినతిపత్రాలు అందజేశారు. స్పందించిన ఎంపిడిఒ, తహశీల్దారు పారిశుధ్యకార్మికులకు పెండింగ్‌లో ఉన్న 10 నెలలు వేతనాలు సెప్టెంబరు 7 లోపు చెల్లిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ కార్యదర్శి కెవి.పిచ్చయ్య, పారిశుధ్య కార్మికుల సంఘం నాయకులు ఇజ్రాయిల్, దానయ్య, చలమయ్య, కోటయ్య, ఇస్సాక్, తిరుపతమ్మ, లక్ష్మమ్మ, శ్రీనివాసరావు, లాజరు, హనోక్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్యపరీక్షలు

ప్రజాశక్తి-కొండపి

ప్రజలు తమ ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని కామేపల్లి పిహెచ్‌సి వైద్యుడు డాక్టర్ నాగరాజు తెలిపారు.కొండపి-2 సచివాలయం వద్ద కామేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో 104 వాహనం ద్వారా సోమవారం ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా 76 మందిని పరీక్షించి ఉచితంగా మందులు అందజేశారు. అనంతరం ఇంటింటికీ తిరిగి వైద్యపరీక్షకు రాలేని వారికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ నాగరాజు మాట్లాడుతూ వాతావరణాన్ని బట్టి ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

ఏకరూప దుస్తులు అందజేత

ప్రజాశక్తి-మార్కాపురం

రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అంగన్‌వాడీల సంక్షేమానికి ప్రత్యేకంగా కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే కుందురు నాగార్జున రెడ్డి తెలిపారు. అంగన్‌వాడీలకు మంజూరైన ఏకరూప దుస్తులను ఎమ్మెల్యే నాగర్జునరెడ్డి సోమవారం పంపిణీ చేశారు. అదేవిధంగా అంగన్‌వాడీ కేంద్రాలకు సంబంధించిన వేయింగ్ మిషన్లు కూడా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ అర్బన్ సిడిపిఒ సుశీలాదేవి, అంగన్‌వాడీలు తదితరులు పాల్గొన్నారు.

ఐద్వా నాయకురాలు రేణుక మృతి

పలువురు నాయకుల నివాళి

ప్రజాశక్తి-పామూరు

ఐద్వా సీనియర్ నాయకురాలు ముప్పసాని రేణుక మృతి పార్టీకి, వారి కుటుంబ సభ్యులకు తీరని లోటు అని సిపిఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్ అన్నారు. రేణుక అనారోగ్యంతో బాధపడుతూ ఒంగోలులోని వెంకట రమణ హాస్పిటల్‌లో వైద్యం పొందుతూ ఆదివారం మృతి చెందారు. పామూరు మండలంలో మొట్టమొదటి సారిగా ఆరుగురితో మహిళా సంఘం ఏర్పడింది. ఆరుగురిలో రేణుక ఒకరు. రేణుక భర్త ఎం. విట్టల్‌రావు సిపిఎంలో పనిచేస్తూ నేటికీ ప్రజాశక్తి ఏజెంట్‌గా కొనసాగుతున్నారు. జూనియర్లకు సలహాలు ఇస్తూ పార్టీకోసం కష్టపడుతున్నాడు. రేణుక మృతికి సిపిఎం జిల్లా కమిటీ సంతాపం తెలియజేశారు. రేణుకకు సోమవారం అంత్యక్రియలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు, ఐద్వా నాయకులు, కుటుంబ సభ్యులు బంధుమిత్రులు నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో సిపిఎం రాష్ట్ర నాయకులు జాలా అంజయ్య, పామూరు ఉపసర్పంచి యాదాల వెంకటసాయి, షేక్ మీరావలి, కె. మాల్యాద్రి, గౌస్‌బాషా, అల్లాభక్షు, వెంకటేశ్వర్లు, శంకర్, ఐద్వా నాయకురాలు షమ్మీ, మదార్‌బీ, భానుమతి, అంజలి, ఖాదరున్నీసా, కొండలరావు, మస్తాన్‌రావు, కృష్ణ పాల్గొన్నారు.

రేణుక (ఫైల్)

నివాళులర్పిస్తున్న సిపిఎం నాయకులు

ఇసుక డంప్ వద్ద టిడిపి నాయకుల నిరసన

ప్రజాశక్తి-శింగరాయకొండ

జరుగుమల్లి మండలం మండలం సతుకుపాడు వద్ద ఏర్పాటు చేసిన ఇసుక డంప్ ఎదుట టిడిపి నాయకులు సోమవారం నిరసన తెలిపారు. కొండపి ఎమ్మెల్యే డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి, టిడిపి రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి దామచర్ల సత్యనారాయణ, టిడిపి ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షుడు డాక్టర్ నూకసానీ బాలాజీ, టిడిపి యర్రగుండపాలెం నియోజక వర్గ ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్ బాబు సతుకుపాడు గ్రామంలో పాలేరు నది ఒడ్డున ఏర్పాటు చేసిన ఇసుక డంప్‌ను పరిశీలించి నిరసన తెలిపారు. తొలుత గ్రామం నుంచి ర్యాలీగా బయలుదేరి పాలేరు వద్దకు వెళ్లి ఇసుకను డంపు, ఇసుక కోసం పాలేరులో ఏర్పాటు రోడ్లను పరిశీలించారు.ప్రజాశక్తి దినపత్రికలో సోమవారం ప్రచుకితమైన జరుగుమల్లిలో ఇసుక మాఫియా కథనం గురించి ఎమ్మెల్యే ప్రజలకు చూపించారు. అనంతరం ఎమ్మెల్యే స్వామి మాట్లాడుతూ సామాన్యులు ఇసుక తోలుకుంటే రెవెన్యూ అధికారులు, పోలీసులు ఇబ్బందులు పెడుతున్నట్లు తెలిపారు. వైసిపి సైకోలు పాలేరు ఒడ్డున డంప్ ఏర్పాటు చేసి ఇసుక తరలిస్తుంటే అధికారులు నిద్రపోతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. జేపీ కంపెనీకి ఇసుక తరలింపునకు అనుమతులు లేవన్నారు. అయితే వైసిపి నాయకులు అండదండలతో ఇసుక అక్రమ రవాణాకు అధికారులు అనుమతులు ఇస్తున్నట్లు తెలిపారు. అలాంటి అధికారులపై చర్యలు తీసుకోవాలన్నారు. టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహణ కార్యదర్శి దామచర్ల సత్య మాట్లాడుతూ పిల్ల సైకోలు కొండేపిలో ఇసుక డాన్‌లా తయారయ్యారని విమర్శించారు. జగన్మోహన్ రెడ్డికి ప్రజలు బుద్ధి చెప్పే రోజులు దగ్గరకొచ్చినట్లు తెలిపారు. పాలేరు నుంచి ఇసుక తరలించడం వల్ల రైతులకు నష్టం జరుగుతుందన్నారు. అధికారులు ఇష్టానుసారంగా వ్యవహరించడం వల్లే ఈ పరిస్థితి నెలకొందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇసుక డంప్ వద్ద నిరసన తెలపుతున్న ఎమ్మెల్యే స్వామి, టిడిపి నాయకులు

పూజా బాయిని సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

పూజాబాయికి అభినందనలు

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

పెద్దదోర్నాలలోని ఏకలవ్య రెసిడెన్షియల్ పాఠశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న మూడావత్ పూజా బాయి జాతీయ గిరిజన విద్యా సొసైటీ కేంద్ర ప్రభుత్వం చేపట్టిన సాహస కృత్యాలు కార్యక్రమంలో భాగంగా పర్వతారోహణ శిక్షణకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ సామ్యూల్ జోబ్ తెలిపారు. మూడావత్ పూజాబాయి సెప్టెంబర్ 1 నుంచి 26 వరకూ జమ్మూ కాశీర్‌లోని మనాలీలోని అటల్ బిహారీ వాచ్‌పేయి పర్వతారోహణ శిక్షణ సంస్థ నందు శిక్షణ పొందనున్నట్లు ప్రిన్సిపల్ తెలిపారు. పూజాబాయి శిక్షణకు కోసం మనాలీ బయలుదేరి వెళ్తున్న నేపథ్యంలో ప్రిన్సిపల్, బోధన, బోధనేతర సిబ్బంది సోమవారం ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

ఎమ్మెల్యేకు అభినందనలు తెలుపుతున్న హరీష్

వైసిపి పట్టణ అధ్యక్షుడిగా హరీష్

ప్రజాశక్తి-దర్శి

వైసిపి దర్శి పట్టణ అధ్యక్షుడి కట్టెకోట హరీష్‌ను నియమించినట్లు ఎమ్మెల్యే డాక్టరు మద్దిశెట్టి వేణుగోపాల్ తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్‌కు హరీష్ పుష్పగుచం అందజేసి అభినందనలు తెలిపారు.

నివాళులర్పిస్తున్న నాయకులు

విద్యుత్ అమరవీరులకు నివాళి

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

సిపిఎం కార్యాలయంలో బషీరాబాగ్ డే సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యుత్ అమర వీరులు బాలస్వామి, రామకష్ణ, విష్ణువర్ధన్ రెడ్డికి విప్లవ జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం మార్కాపురం పట్టణ కార్యదర్శి డి.సోమయ్య మాట్లాడుతూ గత 20 సంవత్సరాలు విద్యుత్ ఛార్జీలను పెంచడానికి ఏ ప్రభుత్వం కూడా ధైర్యం చేయలేదన్నారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకా అనేక సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచినట్లు తెలిపారు. దేశంలోని ఏ రాష్ట్రంలోని లేనంతంగా ఆంధ్రప్రదేశ్‌లో విద్యుత్ ఛార్జీల భారాలు ఉన్నాయన్నారు. ప్రజలపై భారీగా విద్యుత్ ఛార్జీల భారాన్ని మోపిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. ప్రజల నడ్డి విరిచే విధంగా మోయలేని భారాలు వేసిన ప్రభుత్వాలు భారీ మూల్యం చెల్లించుకోక తప్పలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న వెంటనే విద్యుత్ ఛార్జీలను అగ్గించాలన్నారు. ట్రూ అప్ పేరుతో విధిస్తున్న అదనపు భారాలను ఉప సంహరించుకోవాలని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు డికెఎం. రఫీ, షేక్ నన్నేసా ,కట్ట సుబ్బారావు, కొండేటి నగేష్ ,షేక్ జబ్బార్, జవ్వాజి రాజు తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

క్రమశిక్షణతో శ్రమించాలి

ప్రజాశక్తి-టంగుటూరు

విద్యార్థులు తమ లక్ష్యసాధన కోసం క్రమశిక్షణ, పట్టుదలతో శ్రమించాలని పేస్ ఇంజినీరింగ్ కళాశాల కరస్పాండెంట్ మద్దిశెట్టి శ్రీధర్ తెలిపారు. పేస్ ఇంజినీరింగ్ కళాశాలలో ఉమెన్ ఎంపవర్ మెంట్ సెల్ ఆధ్వర్యంలో ఉమెన్ ఈక్వాలిటీ దినోత్సవ వేడుకలను సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ లింగ వివక్షతను అధిగమించి తమ కళాశాల విద్యార్థులు లక్ష్యాలను చేరుకుంటున్నట్లు చెప్పారు. లింగ సమానత్వమే ప్రగతికి మార్గమన్నారు. అనంతరం వ్యాసరచన, డిబేట్ పోటీలలో ప్రతిభ చూపిన విద్యార్థులకు మద్దిశెట్టి శ్రీధర్, అధ్యాపక సిబ్బంది ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ జివికె.మూర్తి, అడ్మిషన్స్ డైరెక్టర్ ఆర్. వీరాంజనేయులు, ఎఒ ఎం.రమణబాబు, ట్రైనింగ్ అండ్ ప్లేస్ మెంట్స్ డీన్ కె.రూప ఆకాష్, డబ్ల్యుఇసి కన్వీనర్ ఎన్.వైష్ణవి, ప్రోగ్రాం కోఆర్డినేటర్ బి.అలేఖ్య, కళాశాల మహిళా సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

పొగాకు సూర కొనుగోలు

ప్రజాశక్తి-టంగుటూరు

కొండపి రోడ్డులోని పొగాకు బోర్డులో గత సోమవారం నుంచి పొగాకు చూర కొనుగోళ్లు జరుగుతున్నట్లు వేలం నిర్వహణాధికారి అట్లూరి శ్రీనివాసరావు తెలిపారు. ఈనెల 30 వరకూ బోర్డు పరిధిలోని రైతుల వద్దనున్న స్క్రాప్ ను పొగాకు బోర్డు ద్వారా కొనుగోలు చేస్తున్నట్లు ఆయన చెప్పారు. టంగుటూరు, కట్టుబడిపాలెం క్లస్టర్ల పరిధిలోని రైతులు 921 చూర బేళ్లను అమ్మకానికి తెచ్చారు. అందులో 886 బేళ్లు అమ్ముడుపోయాయి. వివిధ కారణాలతో 55 బేళ్లను తిరస్కరించారు. పొగాకు చూర కిలో అత్యధిక ధర రూ.195, అత్యల్ప ధర రూ.50 నమోదైనట్లు ఎఎస్ శ్రీనివాసరావు తెలిపారు.

2 నుంచి షటిల్ టోర్నమెంట్

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా యర్రగొండ పాలెంలోని డాక్టర్ వైఎస్ఆర్ క్రీడా వికాస కేంద్రంలో సెప్టెంబర్ 2, 3, 4, 5 తేదీల్లో నియోజకవర్గ స్థాయిలో షటిల్ టోర్నమెంట్ పోటీలు నిర్వహిస్తున్నట్లు డాక్టర్ వైఎస్ఆర్ క్రీడా వికాస కేంద్రం అభివృద్ధి కమిటీ చైర్మన్ నర్రెడ్డి వెంకటరెడ్డి సోమవారం తెలిపారు. విజేతలకు ఉపాధ్యాయ దినోత్సవం రోజున బహుమతులు అందజేస్తామన్నారు. అదేవిధంగా డాక్టర్ వైఎస్ఆర్ క్రీడా వికాస కేంద్రం ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా సెప్టెంబర్ 23, 24, 25 తేదీల్లో షటిల్ టోర్నమెంట్ నిర్వహించి 26న వార్షికోత్సవ వేడుకల్లో బహు మతులు అందజేస్తామన్నారు. ఈ అవకాశాన్ని క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

ఎంపిడిఒకు విఒఎల వినతి

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

వైఎస్ఆర్ క్రాంతి పథకంలో గ్రామ సంఘం విఒఎలుగా పని చేస్తున్న వారి సమస్యలు పరిష్కరించాలని కోరుతూ విఒఎల సంఘం మండల నాయకులు మరియబాబు ఆధ్వర్యంలో డిప్యూటీ తహశీల్దారు కిరణ్, ఎంపిడిఒ మరియదాసుకు సోమవారం వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మరియబాబు మాట్లాడుతూ విఒఎలకు మూడు సంవత్సరాల కాలపరిమితి, 45 సంవత్సరాల వయోపరిమితి, రాష్ట్ర ప్రభుత్వం ఇస్తానన్న పది వేల రూపాయల వేతనాన్ని ఇవ్వాలని డిమాండ్ చేశారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో విఒఎలు రవికిరణ్, దుర్గ, షాహీనా, మరియరత్నం, పాపారావు, రాంబాబు, అశోక్, నాగమణి, జ్యోతి బాయ్ పాల్గొన్నారు.

శ్మశానవాటికల్లో సమస్యలు పరిష్కరించండి

మేయర్, కమిషనర్‌కు నగర అభివృద్ధి కమిటీ వినతి

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

నగరంలోని శ్మశాన వాటికల్లో సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఒంగోలు నగరఅభివృద్ధి కమిటటీ ఆధ్వర్యంలో నగర మేయర్ గంగాడ సుజాత, కమిషనర్ వెంకటేశ్వరరావుకు సోమవారం వినతిపత్రాలు అందజేశారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ నగరంలో ఆర్‌టిసి బస్టాండ్ ప్రక్కన ఉన్న స్మశానంలో గ్యాస్ క్రిమటోరియం ప్రారంభించాలన్నారు.శ్మశాన వాటికల్లో మౌళిక వసతులు కల్పించాలన్నారు. గ్యాస్ క్రిమటోరియం ప్రారంభిస్తే నగర ప్రజలకు భారం తగ్గుతుందని తెలిపారు. శ్మశాన వాటిల్లో నీటి సౌకర్యం కల్పించాలన్నారు. వాచ్‌మెన్లను నియమించాలని కోరారు. అవసరమైన చోట శ్మశాన వాటికలకు ప్రహరీలు నిర్మించి బోర్లు ఏర్పాటు చేయాలన్నారు. ప్లాట్‌ఫాంలు నిర్మించాలని కోరారు. అనాథ మృతదేహాలకు ఉచితంగా దహనం చేయాలన్నారు. రైల్వే స్టేషన్‌కు తూర్పు వైపున ఉన్న బాలాజీనగర్, ఇందిరమ్మ గృహాల వద్ద రెండు శ్మశాన వాటికలు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో ఒంగోలు నగర అభివృద్ధి కమిటి అధ్యక్షులు మారెళ్ల సుబ్బారావు, పౌర సంఘాల సమాఖ్య కన్వీనర్ జి రమేష్, ఒంగోలు నగర అభివృద్ధి సమితి కార్యదర్శి ఓగిరాల రాధకృష్ణ, ఈదుపల్లి కోటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

మేయర్‌కు వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

'గిడుగు' పురస్కారానికి గాదంశెట్టి ఎంపిక

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

నాగులుప్పలపాడు మండలం ఉప్పుగుండూరు గ్రామానికి చెందిన తెలుగు పండిట్ గాదంశెట్టి శ్రీనివాసరావు గిడుగు వెంకటరామ్మూరి పురస్కారానికి ఎంపికయ్యాడు. తెలుగు భాషా కోవిదుడు గిడుగు వెంకట రామ్మూర్తి జయంతి సందర్భంగా విజయవాడలో మంగళవారం నిర్వహిస్తున్న కార్యక్రమంలో గాదంశెట్టి శ్రీనివాసరావు ఈ పురస్కారాన్ని అందుకోనున్నారు. ఈ మేరకు తనకు ఆహ్వానం అందినట్లు గాదంశెట్టి శ్రీనివాసరావు తెలిపారు. గాదంశెట్టి 2012లో జిల్లా ఉత్తమ ఉపాధ్యా యుడిగా, శాంతివనం ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డులు అందుకున్నారు. 2013లో రాష్ట్రస్థాయిలో పర్యావరణ మిత్ర ఉత్తమ ఉపాధ్యాయుడి అవార్డును అందుకున్నారు. 2014లో ఘంటసాల అకాడమి ఉత్తమ సేవా పురస్కారం అందుకున్నారు. అదే సంవత్సరం జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమసేవా పురస్కారం అందుకున్నారు. 2015లో కళామిత్రమండలి గిడుగు సాహిత్య పురస్కారం, 2019లో రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడి అవార్డును అందుకున్నారు. అదేవిధంగా కవిమిత్ర అవార్డు తోపాటు పలు అవార్డులు అందుకొని ప్రజల మన్నలు పొందారు వెలుగు రవ్వలు, సంకల్పం నీదై తదితర పుస్తకాలు రచించారు.వివిధ రకాల నాణేలు సేకరించారు. పలువురు తెలుగు కవుల చిత్రపటాలు సేకరించి భద్రపరచారు. గాదంశెట్టి ఇంటిలోకి ప్రవేశించగానే పలురకాల నాణేలు, కవుల చిత్రపటాలు దర్శనమిస్తాయి.

గాదంశెట్టి సేకరించినే పుస్తకాలు, నాణేలు

సేవలు అభినందనీయం : బాలినేని

ప్రజాశక్తి-పొదిలి

మండల పరిధిలోని ఓబులక్కపల్లి గ్రామానికి ఎపిఆర్ గ్రూప్ చైర్మన్ అవుల కష్ణారెడ్డి అయన సోదరులు అందిస్తున్న సేవలు మరువలేనివని మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఓబులక్కపల్లి గ్రామంలో ఎపిఆర్ సంస్థ సొంత నిధులతో నిర్మించిన రెండు చర్చిలు, గ్రంథాలయాలను మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా బాలినేని మాట్లాడుతూ మాతభూమికి సేవ చేయాల తపనతో ఆవుల కష్ణారెడ్డి కుటుంబ సభ్యులు గ్రామంలో నీటి ట్యాంకుల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి, మార్కాపురం ఎమ్మెల్యే కె. నాగార్జున రెడ్డి, కంభం మాజీ ఎమ్మెల్యే దుముల శ్రీనివాస రెడ్డి, గ్రామ రామ సర్పంచి ఆవుల వెంకట సుబ్బారెడ్డి, ఆవుల ప్రణీత్ రెడ్డి, అవుల చంద్రశేఖర్ రెడ్డి, అవుల జయరామ్ రెడ్డి, వైసిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి

రహదారిపై గుంతలను పూడ్చిన ఆటో డ్రైవర్లు

ప్రజాశక్తి - యర్రగొండపాలెం

యర్రగొండపాలెం నుంచి త్రిపురాంతకం వెళ్తే రహదారిపై గుంతలు ఏర్పడ్డాయి. గుంతల కారణంగా తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకుండా పోయింది. ఈ నేపథ్యంలో ఆటో డ్రైవర్ల యూనియన్ ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా మట్టితో రహదారిపై గుంతలను పూడ్చారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్లు మాట్లాడుతూ యర్రగొండపాలెం నుంచి త్రిపురాంతకం 18 కిమీ దూరంలో ఉందన్నారు. ఈ రహదారిలో సుమారు 120 గుంతలు ఉన్నట్లు తెలిపారు. గుంతల కారణం వాహన చోదకులు ప్రమాదాలకు గురి కావాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి యర్రగొండపాలెం, త్రిపురాంతకం రహదారిలో గుంతలకు శాశ్వత మరమ్మతులు చేపట్టాలని ఆటో డ్రైవర్లు , ప్రజలు కోరారు.

గుంతలను పూడ్చుతున్న ఆటో డ్రైవర్లు

పేదల సంక్షేమమే ధ్యేయం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

పేదల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే కె.నాగార్జునరెడ్డి తెలిపారు. మండల పరిధిలోని పెద్ద యాచవరం గ్రామంలో గడపగడపకూ మన ప్రభుత్వ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగార్జున రెడ్డి గడప గడపకూ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అవినీతి రహిత పాలన అందించడమే కాకుండా ప్రజల అందరికీ తోడు నీడగా నిలుస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి రాష్ట్ర ప్రజలందరూ బాసటగా నిలవాలన్నారు. పేదల సంక్షేమ కోసం ముఖ్యమంత్రి అనేక పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు సవ్వాని నారాయణ, రాష్ట్ర ఆరెకటిక కార్పొరేషన్ డైరెక్టర్ సవ్వాని వెంకమ్మ వెంకటేశ్వర్లు, ఎంపిటిసి తన్నీరు వెంకటనారాయణమ్మ, వైస్ ఎంపిపి పెద్ద మల్లయ్య, వైసిపి నాయకులు బెంజిమెన్, ఏసురత్నం, ఇన్‌ఛార్జి ఎంపిడిఒ నరసింహులు, ఎఒఎపిఎం రమేష్ బాబు, ఎపిఒ బి.జీవరత్నం, సచివాలయం సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

వికలాంగుల ర్యాలీ

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

వికలాంగుల పింఛను రూ. ఆరు వేలకు పెంచాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు గుమ్మా రాజయ్య డిమాండ్ చేశారు. వికలాంగుల హక్కుల పోరాట సమితి 16వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సోమవారం జెండాను ఆవిష్కరించారు. అనంతరం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రాజయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారం చేపట్టి నాలుగేళ్లు దాటినా ఒక్క రూపాయి కూడా పింఛను పెంచలేదన్నారు. తక్షణమే పింఛన్ పెంచాలని డిమాండ్ చేశారు. వికలాంగులకు సింగిల్ రేషన్ కార్డులు, అంత్యోదయ మంజూరు చేయాలన్నారు. అనంతరం తహశీల్దారు రవీంద్రారెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో విహెచ్‌పిఎస్ నాయకుడు చేదూరి సుధాకర్, నియోజకవర్గ అధ్యక్షుడు పోలేపల్లి పెద్ద పాలంకయ్య, మండల అధ్యక్షుడు కొత్తపల్లి కిషోర్, నాయకులు తెప్పల వెంకటేశ్వర్లు, మునగంటి సత్యనారాయణ, మాకం చంటి, నాగ అంజమ్మ, ఆవుల శ్రీను, నాసర్‌వలి, హుస్సేన్, జార్జ్, త్రివేణి, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

వాటర్ కూలర్లు అందజేత

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల అభివృద్ధికి అండగా ఉంటామని పాఠశాల పూర్వ విద్యార్థుల ప్రకటించారు. 1989వ సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల తరఫున భాస్కరుని సూర్యనారాయణ, విజయలక్ష్మి, యన్నాబత్తిన సుబ్బారావు, అన్నపూర్ణ, వాకా తిరుపతయ్య, అమ్మనమ్మ, మద్దెల రమణారావు, శేషమ్మ, సన్నెబోయిన నాయుడు, లక్షమ్మ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలకు 5 వాటర్ కూలర్లు పాఠశాలకు అందజేశారు. వాటిని ఎంఇఒ-2 ఆవుల శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యా యురాలు కె. మహాలక్ష్మి మాట్లాడుతూ రూ. 50 వేల విలువైన వాటర్ కూలర్లు విద్యార్థినులకు ఎంతగానో ఉయోగపడతాయన్నారు. పాఠశాల తరఫున దాతలకు కతజ్ఞతలు తెలిపారు.

అమరవీరుల స్ఫూర్తితో 'విద్యుత్'పై మరో ఉద్యమం

ప్రజాశక్తి - అద్దంకి

విద్యుత్ సంస్కరణలకు వ్యతిరేకంగా 2000 సంవత్సరంలో జరిగిన విద్యుత్ ఉద్యమం బషీరబాగ్‌లో జరిపిన పోలీసు కాల్పులలో మృతి చెందిన రామకృష్ణ, బాల స్వామి, విష్ణువర్ధన్‌లకు స్థానిక సుందరయ్య భవన్‌లో సిపిఎం ఆధ్వర్యంలో సంస్మరణ సభ సోమవారం నిర్వహించారు. ఈసందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్ గంగయ్య మాట్లాడుతూ అప్పటి విద్యుత్ ఉద్యమం రాష్ట్రంలో విద్యుత్ సంస్కరణ దూకుడు ఆపిందని అన్నారు. ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వాలు విద్యుత్ ఛార్జీల పెంపుజోలికి వెళ్లలేదని అన్నారు. కాని నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తిరిగి విద్యుత్ ఛార్జిలను వివిధ సుంకాల పేరుతో వేల రూపాయల బిల్లులు పెంచారన్నారు. విద్యుత్ రంగంలో లాభార్జన ధ్యేయంగా సంస్కరణలు వస్తున్నాయని అన్నారు. వీటికి వ్యతిరేకంగా ప్రజలను చైతన్యం చేసి మరో ఉద్యమానికి శ్రీకారం చుట్టాల్సి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి తంగిరాల వెంకటేశ్వర్లు, పి రామాంజనేయులు, విజయకుమార్, రాజు హనుమంతరావు, ప్రమీల పాల్గొన్నారు.

విద్యుత్ అమరులకు నివాళులర్పిస్తున్న నేతలు

దేశంలోనే ఫెయిల్యూర్ ప్రధాని మోడీ

ప్రజాశక్తి - అద్దంకి

దేశ ప్రజలకు ఇచ్చిన ఒక్కహామీ కూడా నెరవేర్చకుండా దేశాన్ని అప్పులు పాలు జేసిన ఏకైక ప్రధాని నరేంద్ర మోడీ అని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ అన్నారు. రాష్ట్రాన్ని కాపాడండి - దేశాన్ని రక్షించండి అనే నినాదంతో సిపిఐ చేపట్టిన బస్సుయాత్ర సోమవారం అద్దంకి వచ్చింది. బస్సు యాత్ర ప్రారంభానికి ముందు భవాని సెంటర్ నుండి మోటార్ బైక్ ర్యాలీ నిర్వహించారు. స్థానిక పాత బస్టాండ్ కూడలిలో సిపిఐ జిల్లా కార్యదర్శి సింగరకొండ అధ్యక్షతన జరిగిన సభలో రామకృష్ణ మాట్లాడుతూ రాష్ట్రం, దేశం బాగుండాలంటే ప్రజలు చైతన్య వంతంగా ఉండాలని అన్నారు. తద్వారా అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. మోడీ ప్రభుత్వం ప్రజల మధ్య మతాలు, కులాల చిచ్చుపెట్టి విద్వేషాలను రెచ్చగొట్టి తమ వైఫల్యాలను నుండి ప్రజలదృష్టి మళ్లించి రాజకీయ లబ్ది కోసం కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. వెలుగొండ ప్రాజెక్టు సకాలంలో పూర్తి చేయకపోవడంతో వాయిదాల ప్రాజెక్టుగా మారిందని అన్నారు. రాష్ట్రంలో ఖజానా ఖాళీ చేసి ఉద్యోగుల జీతాలకు సైతం నెల నెలా అప్పులు చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. 77ఏళ్లలో కేంద్ర ప్రభుత్వం రూ.125లక్షల కోట్లు అప్పు చేస్తే అందులో గడిచిన తొమ్మిది ఏళ్లలో మోడీ రూ.100 లక్షల కోట్లు అప్పు చేశారన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్, ప్రసాద్, కళాకారులు పాల్గొన్నారు.

సభలో మాట్లాడుతున్న సిపిఐ రామకృష్ణ

కార్మికుల జీతాలు ఇవ్వాలి

ప్రజాశక్తి - కారంచేడు

పంచాయతీ కార్మికులకు 25నెలలుగా పెండింగ్‌లో ఉన్న జీతాలు వెంటనే ఇవ్వాలని కోరుతూ సోమవారం జరిగిన గ్రీవెన్స్‌లో జిల్లా కలెక్టర్‌కు సిఐటియు నాయకులు వినతి పత్రం ఇచ్చారు. ఉద్యోగ విరమణకి దగ్గరలో ఉన్న కార్మికులకు జీతాలు ఇవ్వకపోవడతో అనారోగ్య సమస్యలకు వైద్యం చేయించుకోవడానికి ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. దీంతో స్పందించిన కలెక్టర్ ఆన్‌లైన్‌లో కారంచేడు ఎంపీడీవోకు ఫోన్ చేసి వెంటనే జీతాలు ఇచ్చే ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. పంచాయతీ కార్మికురాలు సోమమ్మ, తుపాకుల పెంచలమ్మ పర్మినెంట్ కార్మికులుగా పనిచేస్తున్నారని వెంటనే జీతాలు చెల్లించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని సిఐటియు నాయకులు పి కొండయ్య డిమాండ్ చేశారు.

పద్మజకు జాతీయ అవార్డు

ప్రజాశక్తి - యద్దనపూడి

గనిపిశెట్టి పద్మజ

మండలంలోని చిమటావారిపాలెంకు చెందిన గనిపిశెట్టి పద్మజ అనే మహిళా రైతుకు ప్రకృతి వ్యవసాయం చేసినందుకు జైవిక్ ఇండియా అవార్డు వచ్చింది. గత 2022-23 సంవత్సరం 2.50 ఎకరాలులో శనగ పంట పండించి నందుకు ఈ అవార్డు లభించినట్లు తెలిపింది. 1.50ఎకరం సొంత భూమికి మరో ఎకరం కౌలుకు తీసుకొని సాగు చేసినట్లు తెలిపారు. 2.50ఎకరాలలో 30క్వింటాళ్ళ ఉత్పత్తి చేసినట్లు తెలిపారు. తిరుమల తిరుపతి దేవస్థానంకు ఆ శనగలు యద్దనపూడి కొనుగోలు కేంద్రంలో అమ్మినట్లు తెలిపారు. సెప్టెంబర్ 7, 8 తేదీల్లో ఢిల్లీలో జరిగే కార్యక్రమంలో ఈ అవార్డు ప్రధానం చేస్తారని ఆమె తెలిపారు.

దూర విద్య పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - భట్టిప్రోలు

ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం ఆధ్వర్యంలో దూర విద్యా విధానం ద్వారా 10వ తరగతి, ఇంటర్మీడియట్ చదువుకునే వారికి 2023 - 24 విద్యా సంవత్సరానికి అడ్మిషన్లు ప్రారంభమైనట్లు ఎంఈఓ దేవరాజు తెలిపారు. వెల్లటూరు రాఘవ జూనియర్ కళాశాలలో నిర్వహిస్తున్న కోర్సుల పోస్టర్లను సోమవారం ఆవిష్కరించారు. 14ఏళ్ళు నిండిన వాళ్ళు 10వ తరగతి చదవటానికి అర్హులని తెలిపారు. ఐదు సబ్జెక్టుల ద్వారా కోర్సులు పూర్తి చేసుకునే వెసులుబాటు ఉందని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు ఫీజులో రాయితీ ఉందన్నారు. కార్యక్రమంలో రాఘవ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ అవర్ శ్రీనివాసరావు, సిఆర్పిలు ఉన్నారు.

చదువుతోనే అభివృద్ధి సాధ్యం

ప్రజాశక్తి - చీరాల

చదువు కోవడం ద్వారానే అభివృద్ధి సాధించగలమని ఎరుకల సేవా సంఘం రాష్ట్ర ఛైర్మన్ పాలపర్తి శ్రీనివాసరావు అన్నారు. స్థానిక రోటరీ కమ్యునిటీ హాలులో ఎరుకల సేవా సంఘం జిల్లా నూతన కమిటీ ప్రమాణ స్వీకారం చేశారు. ఐక్యతతో అన్యాయాన్ని శాంతియుతంగా ప్రతిఘటించాలని కోరారు. ఉన్నత విద్య చదువుకుంటేనే జాతి అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. సమావేశానికి జిల్లా ఇంచార్జ్ బోగిరి శ్రీకాంత్ మిత్ర హాజరయ్యారు. జిల్లా అధ్యక్షులుగా పి రామాంజనేయులు, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కె మురళి, ప్రధాన కార్యదర్శిగా టి శ్రీనివాస్, జిల్లా ఛైర్మన్‌గా దేవరకొండ రాము, యువజన జిల్లాధ్యక్షులు బచ్చు భరత్ తో పాటు 52మందితో కమిటీ ఎన్నిక చేశారు.

అంగనవాడీ కేంద్రాల్లో తనిఖీలు

ప్రజాశక్తి - మేదరమెట్ల

ఎపి బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు బత్తుల పద్మావతి మేదరమెట్లలోని వివిధ పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. చిన్నారులకు అందుతున్న పోషకాహారం గురించి ఆరా తీశారు. మేదరమెట్ల4, సోమవరప్పాడు అంగన్వాడి కేంద్రాలలో పిల్లల హాజరు పరిశీలించారు. పోషకాహారం పంపిణీపై అసంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎంపిడిఒ డి సురేష్ బాబు, ఎంఈఓ2 వీరరాఘవులు, తహశీల్దారు సుశీల, పంచాయతీ కార్యదర్శి జె శ్రీనివాసరావు, ఐసిడిఎస్ ఇంచార్జ్ సిడిపిఓ కె ఇందిరా, హెచ్ఎం అంజయ్య, నారాయణమ్మ, వైష్ణవి పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమమే వైసిపి లక్ష్యం

ప్రజాశక్తి - చీరాల

సభలో వెంకటేష్, మురుగుడు, జంజనం అభినందిస్తున్న జెసిఎస్‌లు

ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా సిఎం జగన్మోహన్‌రెడ్డి పరిపాలన చేస్తున్నారని వైసిపి ఇన్‌చార్జ్ కరణం వెంకటేష్ అన్నారు. ఎన్ఆర్అండ్‌పిఎం ఉన్నత పాఠశాల ఆవరణలోని ఓపెన్ ఎయిర్ థియేటర్లో జెసిఎస్ కేడర్‌కు బీమా అందించే కార్యక్రమాన్ని నిర్వహించారు. సభకు నియోజకవర్గ పరిశీలకులు మురుగుడు హనుమంతరావు హాజరయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కన్వీనర్లు, గృహ సారధులకు బీమా కల్పిస్తున్న దానిలో భాగంగా చీరాలలోని వారందరికీ బీమా సౌకర్యాన్ని ఇస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని కన్వీనర్లు, గృహ సారథులు సద్వినియోగం చేసుకొని పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో మునిసిపల్ ఛైర్మన్ జంజనం శ్రీనివాసరావు, అర్బన్ ఫైనాన్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ గవిని శ్రీనివాసరావు, కొండ్రు బాబ్జీ, ఆర్కెకె చైర్మన్లు కావూరి రమణారెడ్డి, పల్లపోలు శ్రీనివాసరావు, దాసరి రామకృష్ణ, దామర్ల శ్రీ కృష్ణ, బుర్ల సాంబశివరావు, కోలా శివ, చీమకుర్తి బాలకృష్ణ, గుంటూరు మాధవరావు, శిఖా సురేష్, ఎరిపిల్లి రమణ, మల్లి రామకృష్ణ, ఆసాది అంకాలరెడ్డి, నాదెండ్ల కోటేశ్వరరావు, బుర్ల మురళి, షేక్ మస్తాన్ పాల్గొన్నారు.

అవినీతి రహిత పాలన : ఆమంచి

ప్రజాశక్తి - పర్చూరు

సభలో మాట్లాడుతున్న వైసిపి ఇన్‌ఛార్జి ఆమంచి కృష్ణమోహన్

సిఎం జగన్మోహన్‌రెడ్డి అవినీతి రహిత పాలన అందిస్తున్నారని వైసిపి ఇంచార్జి ఆమంచి కృష్ణ మోహన్ అన్నారు. మ్యానిఫెస్టోని పవిత్రంగా భావించిన జగన్ ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చారని అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో సోమవారం జరిగిన జేసిఎస్ ఉచిత భీమా నమోదు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలో 20ఏళ్ల క్రితం చనిపోయిన వారికి ఓట్లు ఉన్నాయని అన్నారు. విదేశాల్లో స్థిరపడిన వారికి ఇక్కడున్న ఓట్లు వారు లేకుండా ఎలా పోలౌతున్నాయని ప్రశ్నించారు. జేసిఎస్ కన్వీనర్లు, గృహసారధులు తమ విధులను సక్రమంగా నిర్వహించాలని కోరారు. జేసిఎస్ సిబ్బందికి ఉచిత భీమా సౌకర్యం కల్పించిన సీఎం జగన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు పాణ్యం హనుమంతరెడ్డి, నాయకులు ముప్పాళ్ల రాఘవయ్య, తోకల కృష్ణమోహన్, పఠాన్ కాలేషా, జిల్లా వక్ఫ్ బోర్డు కార్యదర్శి గడ్డం మస్తాన్ వలి, గోరంట్ల శివకుమారి, తులసి నాగమణి, గాదె సురేష్, జంగా అనీల్, ఆకుల హేమంత్, నూతలపాటి బలరాం, కురాకుల ఇస్సాకు, శాంతారావు, ఎర్రాకుల తిరుమలేశ్వరావు పాల్గొన్నారు.

వైసిపి ఇసుక దాహం.. ప్రజలకు శాపం

ప్రజాశక్తి - అద్దంకి

వైసిపి నేతల ఇసుక దాహం రాష్ట్ర ప్రజల ఉపాధికి శాపంగా మారిందని టిడిపి నేతలు అన్నారు. టిడిపి అధినేత చంద్రబాబు పిలుపుమేరకు మండలం మోదేపల్లిలోని ఇసుక అక్రమ మైనింగ్‌ను వ్యతిరేకిస్తూ ఇసుక సత్యాగ్రహం నిర్వహించారు. వైసిపి ఇసుక పాలసీ వైసిపి నేతల ఆర్థిక దాహం తీరుస్తుందని అన్నారు. ఇసుక రీచ్‌లను వైసిపి నేతల ఆధీనంలో పెట్టుకుని జేబులు నింపుకుంటున్నారని అన్నారు. రాష్ట్రం తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటోందని అన్నారు. టిడిపి ప్రభుత్వం హయాంలో ఇసుక ద్వారా మహిళల ఆదాయాన్ని పెంచడంతో పాటు స్థానిక సంస్థల ఆదాయం కూడా పెంచామని అన్నారు. ఇసుక క్వారీల్లో డ్వాక్రా సంఘాలకు, రైతు సాధికార సంస్థలకు, స్థానిక సంస్థలకు ప్రయోజనం కల్పించామని అన్నారు. సామాన్యునికి ఇసుక భారం కాకూడదనే ఉద్దేశంతో టిడిపి ఇసుకను 2016 మార్చి 2 నుంచి ఉచితంగా అందజేసిందని గుర్తుచేశారు.

ఇసుక రీచ్‌లవద్ద టిడిపి నేతల నిరసన

సమరభేరి పోస్టర్ ఆవిష్కరిస్తున్న సిపిఎం నేతలు

సిపిఎం సమరభేరి పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - చీరాల

ప్రభుత్వాల విధానాలవల్లనే నిత్యావసరాల ధరలు పెరుగుతున్నాయని సిపిఎం కార్యదర్శి ఎన్ బాబురావు అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలపై సిపిఎం సమరభేరి పోస్టర్లను చీరాల కార్యాలయంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎం వసంతరావు, పి కొండయ్య, ఎల్ జయరాజు పాల్గొన్నారు.

మార్టూరు రూరల్ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేఖ విధానాలను నిరసిస్తూ సిపిఎం ఆధ్వర్యంలో ఈ నెల 30నుండి సెప్టెంబర్ 4వరకు జరిగే సమర భేరి జయప్రదం చేయాలని సిపిఎం బాపట్ల జిల్లా నాయకులు సిహెచ్ మజుందార్ కోరారు. సిపిఎం జిల్లా నాయకులు బత్తుల హనుమంతరావు అధ్యక్షతన సిపిఎం మండల కమిటీ సమావేశంలో సమరభేరి పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు కందిమళ్ల రామకోటేశ్వరరావు, సిపిఎం నాయకులు ఎనికపాటి రాంబాబు, గఫూర్, నాగరాజు, బొడెంపుడి సూరిబాబు పాల్గొన్నారు.

విద్యార్థులసమస్యలు తెలుసుకుంటున్న ఎస్ఎఫ్ఐ నేతలు

ఎయిడెడ్ కాలేజీని కొనసాగించాలి

ప్రజాశక్తి - కొల్లూరు

మండలంలోని పేదలకు ఇంటర్మీడియట్ విద్యను ప్రభుత్వ ఫీజుతో అందిస్తున్న జివిఆర్ అండ్ ఎస్ఏఆర్ కళాశాలను ఎయిడెడ్‌గా కొనసాగించాలని ఎస్ఎఫ్ఐ బాపట్ల జిల్లా అధ్యక్షులు మనోజ్ కోరారు. కళాశాలలో ఉన్న ఎయిడెడ్ స్టాఫ్‌ను రాష్ట్ర ప్రభుత్వం రెండు సంవత్సరాల క్రితం జీవో నెంబర్ 42తో ప్రభుత్వంలో తీసుకున్న ఫలితంగా ఇప్పుడు కళాశాల ప్రైవేటుగా మారిందని అన్నారు. దీంతో విద్యార్థులకు ప్రభుత్వ ఫీజులతో ఇంటర్మీడియట్ చదువుకునే అవకాశం లేకుండా పోయిందన్నారు. ఫలితంగా ప్రభుత్వ కళాశాల లేనందున దూర ప్రాంతాలకు వెళ్ళాల్సి వస్తుందని అన్నారు. డబ్బులు లేని విద్యార్థులు చదువులకు దూరం అయ్యారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ అనాలోచిత నిర్ణయం పేద విద్యార్థులకు నష్టం చేకూర్చిందని అన్నారు. కొత్తగా కొల్లూరు బాలికోన్నత పాఠశాలలో స్కూల్ ప్లస్ పేరుతో ఇంటర్ విద్యను అందిస్తామని చెప్పి అడ్మిషన్లు ఇవ్వకుండా మోసం చేశారని అన్నారు. ఈ ప్రాంత పేద విద్యార్థులకు అందుబాటులో జివిఆర్ అండ్ ఏఎస్ఆర్ ఎయిడెడ్ కళాశాలగా కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొల్లూరు ఎస్ఎఫ్ఐ నాయకులు మదన్ వరుణ్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బొనిగల సుబ్బారావు పాల్గొన్నారు.

తెలుగుజాతి ఆత్మగౌరవం ఎన్టిఆర్

ప్రజాశక్తి - అద్దంకి

గొట్టిపాటి

తెలుగుజాతిని ఒక్కతాటిపై నడిపించిన మహానాయకుడు ఎన్టీఆర్ అని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ అన్నారు. ఎన్టిఆర్ శత జయంతి సందర్భంగా ఆయన ముఖ చిత్రంతో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా కేంద్ర ప్రభుత్వం రూ.100 నాణెం విడుదల చేయడం తెలుగు ప్రజలకు ఆత్మగౌరవమని అన్నారు. ఎన్టిఆర్ స్వయంకృషితో సినీ, రాజకీయ రంగాల్లో ప్రత్యేకత చాటుకున్నారని అన్నారు. సంక్షేమ పథకాల సృష్టికర్తగా చరిత్రలో నిలిచిపోయారని అన్నారు.

పాత పెన్షన్‌ను పునరుద్ధరించాలి

- ఉపాధ్యాయులపై పని ఒత్తిడి తగ్గించాలి
- యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సమావేశం తీర్మానాలు

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

పాత పెన్షన్‌ను పునరుద్ధరించాలని యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో తీర్మానించారు. దాని కోసం జరిగే పోరాటాలకు పూర్తి మద్దతు ఉంటుందన్నారు. యుటిఎఫ్ రాష్ట్ర మధ్యంతర కౌన్సిల్ సమావేశాలు ఆది, సోమ వారాల్లో ఒంగోలు నగరంలోని ఎన్‌టిఆర్ కళాక్షేత్రంలో జరిగాయి. సోమవారం యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెఎస్ఎస్ ప్రసాద్ విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యలపై తీర్మాణాలను ప్రవేశపెట్టారు. సమావేశ తీర్మానాలను ఆయన మీడియాలకు విడుదల చేశారు. జీఓనెంబర్ 117 పేరుతో ఉపాధ్యాయ, విద్యార్థి నిష్పత్తి పెంచేశారని, గతంలో 26 పీరియడ్లు నుంచి 32 పీరియడ్లు ఉండేవని, అవి ఇప్పుడు 42నుంచి 48 పీరియడ్లు బోధించాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయని తెలిపారు. వీటికి అదనంగా లెసన్ ప్లాన్లు, వర్క్ బుక్స్ దిద్దడం, డైరీలు, పరీక్షలు మార్కులు అప్లోడింగ్, బైజూస్ ట్యాబ్ల నిర్వహణ, అనేక రకాల యాప్‌లతో విపరీతమైన ఒత్తిడి నెలకొందని తెలిపారు. ఒత్తిడి తగ్గించి ప్రశాంత వాతావరణంలో బోధనకు అవకాశం కల్పించాలని తీర్మానం చేశారు. ఆర్థిక, రాజకీయ, సామాజిక అంతరాలు తగ్గించే విధంగా విద్యావ్యవస్థ ఉండాలని, దేశంలోని పౌరులందరికీ విద్య సమానంగా అందించాలని, శాస్త్రీయ పరిశోధనకు, సృజనాత్మకతకు ప్రశ్నించే అవకాశం ఉండాలని, రాజ్యాంగ లక్ష్యాలు పెంపొందే విధంగా ఉండాలని డిమాండ్ చేశారు. దేశంలో మత సామరస్యం నెలకొల్పాలన్నారు. సిపిఎస్ రద్దు కోసం పోరాడే సంఘాలకు సంపూర్ణ మద్దతు ఉంటుందని, సెప్టెంబర్ ఒకటో తేదిన పాత పెన్షన్ కోసం జరిగే పోరాటాలకు పూర్తి మద్దతు తెలుపుతూ తీర్మానం చేశారు. మాతృబాష మాత్రమే ప్రధమ బాషగా ఉండాలని, సంస్కృతాన్ని బలవంతంగా ప్రవేశపెట్టాలనే కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని తీర్మానించారు. మున్సిపల్ ఉపాధ్యాయుల సర్వీస్ రూల్స్‌ను రూపొందించి వారికి పదోన్నతులు, బదిలీలు నిర్వహించాలని, గిరిజన పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను అమలు చేయాలని తీర్మానించారు. రాష్ట్రంలోని సిఆర్‌పిలను, ఎంఐఎస్ కో ఆర్డినేటర్లను, అకడమిక్ కో ఆర్డినేటర్లు, అకౌంటెంట్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు, మెసెంజర్లు అందరినీ రెగ్యులర్ చేయాలని తీర్మానించారు. ఉపాధ్యాయ జీతాలు చెల్లించాలని, బదిలీలు జరిగి మూడు నెలలు గడవకముందే వారి జీతాలు చెల్లించకుండానే పని సర్దుబాటు చేయడం సరైంది కాదని, పని సర్దుబాటు ప్రక్రియ నిలుపుదల చేయాలని తీర్మానించారు. ఆంధ్రప్రదేశ్ మోడల్ స్కూల్స్ అన్ని సబ్జెక్టు కామన్ సీనియారిటీ ప్రకారం ప్యానల్ తయారు చేసి తద్వారా ప్రిన్సిపల్ పదోన్నతలు చేపట్టాలని తీర్మానించారు. ఈ తీర్మానాలను కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదించింది. సమస్యలు పరిష్కారం కాని పక్షంలో భవిష్యత్తు పోరాటాలు తీవ్రతరం చేస్తామని కౌన్సిల్ ప్రకటించింది. సమావేశంలో యుటిఎఫ్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కొమ్మోజు శ్రీనివాసరావు, సహ అధ్యక్షులు ఎఎన్ కుసుమకుమారి, కె సురేష్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి డి లక్ష్మీరాజా, ఎస్పీ మనోహర్‌కుమార్, ఎన్ నవకోటేశ్వరరావు, టి రఘుపతిరెడ్డి, ఎస్ఎస్ నాయుడు, ఎన్ నాగమణి, సిహెచ్ రవీంద్ర, డివి రాఘవులు, ఎస్ మురళి మోహన్, ఎన్ అరుణకుమారి, వి కోటేశ్వరప్ప, కేప ఉమామహేశ్వరరావు, ఆర్ మోహన్‌రావు, టి అన్నరాము, డి సుభాషిని, ప్రచురణ విభాగం కన్వీనర్ ఎం హనుమంతరావు, ప్రకాశం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఓ వీరారెడ్డి, ఎస్ రవి, జిల్లా కోశాధికారి చిన్నస్వామి, 26 జిల్లాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, రాష్ట్ర కౌన్సిలర్లు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మురళీధర్

శాస్త్రీయ సమాజ నిర్మాణమే జెవివి లక్ష్యం

- జెవివి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మురళీధర్
- రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని పిలుపు

ప్రజాశక్తి-చీరాల

శాస్త్రీయ సమాజ నిర్మాణం కోసం జనవిజ్ఞాన వేదిక ప్రజలను ఎప్పటికప్పుడు చైతన్యవంతులను చేస్తోందని, మూఢ నమ్మకాలను పాలద్రోలుతూ ప్రజల్లో శాస్త్రీయ ఆలోచన విధానం పెంచాల్సిన ఆవశ్యకత ఉందని జనవిజ్ఞానవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మురళీధర్ అన్నారు. సెప్టెంబర్ 9, 10 తేదీలలో చీరాలలో జరగనున్న జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ రాష్ట్ర నాయకులు కోట వెంకటేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో చీరాల ఎన్‌జిఓ హోమ్‌లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మురళీధర్ మాట్లాడుతూ చంద్రాయన్ విజయాన్ని మహాసభల్లో స్ఫూర్తి దాయక అంశంగా చర్చిస్తామని అన్నారు. ఈ మహాసభలకు చీరాల ప్రాంత ప్రముఖులు, దాతలు, విద్యాసంస్థలు, ప్రజా సంఘాలు తమ ఆర్థిక, హార్థిక సహకారం అందించాలని కోరారు. కార్యక్రమంలో జనవిజ్ఞానవేదిక రాష్ట్ర నాయకులు కోట వెంకటేశ్వరరెడ్డి, సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ అధ్యక్షులు గాదె హరిహరరావు, జిల్లా సభ్యులు సుబాని, రవిబాబు పాల్గొన్నారు.

ధర్నా చేస్తున్న డ్వాక్రా మహిళలు

నకిలీ గ్రూపుల

అక్రమ రుణాలు రద్దు చేయాలి

కలెక్టరేట్ వద్ద డ్వాక్రా మహిళల ధర్నా

ప్రజాశక్తి-బాపట్ల

రేపల్లె పట్టణంలో డ్వాక్రా మహిళలు పేరుతో నకిలీ గ్రూపులు సృష్టించి.. రూ.కోటికి పైగా అక్రమ రుణాలు పొందిన రేపల్లె మెప్మా సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని బాధిత మహిళలు సోమవారం బాపట్ల జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. ఐద్వా జిల్లా నాయకురాలు సుభాషిని ఆధ్వర్యంలో అక్రమ రుణాలు రద్దు చేయాలని కోరుతూ స్పందన కార్యక్రమంలో జెసి చామకూరి శ్రీధర్‌కు వినతిపత్రం సమర్పించారు. తక్షణమే స్పందించిన జెసి వారం లోపు సమస్య పరిష్కారించాలని స్పందనలో మెప్మా అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఐద్వా బాపట్ల జిల్లా నాయకులు టి.సుభాషిణి మాట్లాడుతూ నకిలీ గ్రూపుల పేర్లతో మెప్మా సిబ్బంది అక్రమంగా లోన్లు పొందారని, విషయం తెలిసిన వెంటనే రేపల్లె మున్సిపల్ కమిషనర్, రేపల్లె మెప్మా అధికారులకు రాతపూర్వకంగా తెలియజేశామన్నారు. అయినా సమస్య పరిష్కారం కాలేదన్నారు. సమస్య పరిష్కారం కాకపోతే ఐద్వా ఆధ్వర్యంలో పెద్దఎత్తున పోరాటం నిర్వహిస్తామని హెచ్చరించారు. నిరసనకు మద్దతు ప్రకటించిన సిపిఎం రేపల్లె పట్టణ కార్యదర్శి సిహెచ్.మణిలాల్ మాట్లాడుతూ ఒక పథకం ప్రకారం మెప్మా సిబ్బంది మోసం చేసి దొంగ రుణాలు పొందితే బ్యాంకర్లు అప్పు కట్టాల్సిందేనంటూ గట్టిగా మాట్లాడుతున్నారని చెప్పారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలకు వచ్చిన డబ్బులు కూడా ఇవ్వకుండా బ్యాంకు ఖాతాలు నిలుపు చేస్తున్నారన్నారు. ఆర్పీ పారిపోవటంతో బ్యాంకు వాళ్ల రుణాలతో సంబంధం లేని మహిళలకు నోటీసులు పంపించటం సరికాదన్నారు. కార్యక్రమంలో ఐద్వా రేపల్లె పట్టణ కమిటీ అధ్యక్షులు షేక్ జహీదా, కార్యదర్శి షేక్ ఆశా, బాధిత మహిళలు గౌసే, కె.నాంచారమ్మ, షబానా సుల్తానా, భూలక్ష్మి పాల్గొన్నారు.

రైతుల ఆత్మహత్యలు నివారించడంలో

మోడీ ప్రభుత్వం విఫలం

- 'గుండ్లకమ్మ'కు గేట్లు పెట్టించలేని స్థితిలో జగన్ ప్రభుత్వం
- సిపిఐ రౌండ్‌టేబుల్ సమావేశంలో వక్తలు

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

2024 నాటికి దేశంలో రైతుల ఆదాయం రెట్టింపు చేస్తానని అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం కనీసం రైతుల ఆత్మహత్యలు నివారించడంలో కూడా విఫలమైందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ విమర్శించారు. చట్టసభల్లో రైతుల సమస్యలపై ప్రభుత్వాలు గళం విప్పి చర్చించిన నాడే రైతాంగ సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని తెలిపారు. 'దేశాన్ని రక్షించడం, రాష్ట్రాన్ని కాపాడండి' నినాదంతో సిపిఐ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో చేపట్టిన బస్సుయాత్ర సోమవారం ఒంగోలుకు చేరింది. ఈ సందర్భంగా మల్లయ్యలింగం భవనంలో రైతాంగ సమస్యలపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో రామకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వాలు స్వామినాథన్ కమిటీ సిఫార్సులను అమలు చేసి ఉంటే వ్యవసాయ రంగానికి నేడు ఈ దుస్థితి వచ్చేది కాదన్నారు. గుండ్లకమ్మ ప్రాజెక్టుకు రూ.2 కోట్లు కేటాయించి గేట్లు పెట్టించలేని పరిస్థితుల్లో జగన్ ప్రభుత్వం ఉందని ఎద్దేవా చేశారు.

ఏపి రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య మాట్లాడుతూ దేశంలో వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభంలో ఉందన్నారు. గత తొమ్మిదేళ్ల బిజెపి పాలనలో నాలుగు లక్షల మంది గ్రామీణ ప్రాంత ప్రజలు వ్యవసాయం గిట్టుబాటు కాక ఆత్మహత్యలు చేసుకున్నారని తెలిపారు. అయినా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. నాలుగు లక్షల మంది ప్రజలకు పాడెకట్టిన బిజెపి ప్రభుత్వానికీ పాడెకట్టే సమయం ఆసన్నమైందన్నారు. నవంబర్ 27న దేశంలోని అన్ని రాష్ట్రాల రాజధానులను దిగ్బంధనం చేసి కేంద్ర ప్రభుత్వం రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను సాధించేందుకు ప్రపంచానికి మరో స్ఫూర్తిదాయకమైన ఉద్యమం దేశంలోని 500కు పైగా ఉన్న రైతు సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతోందని, ఆ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

మార్కాపురంలో బహిరంగ సభలో మాట్లాడుతున్న రామకృష్ణ

తెలుగు రైతు జిల్లా నాయకులు కామేపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ జగన్ పాలనకు వ్యతిరేకంగా సిపిఐ చేపట్టిన పోరాటాలకు తమ మద్దతు పూర్తి స్థాయిలో ఉంటుందని హామీ ఇచ్చారు. రైతు సంఘాల సమాఖ్య అధ్యక్షులు ఎస్ కోటిరెడ్డి మాట్లాడుతూ దేశంలో రైతులు, రైతు కూలీలు మాత్రమే ఎక్కువగా ఎందుకు ఆత్మహత్యలు చేసుకుంటున్నారో ప్రభుత్వాలు ఆత్మ పరిశీలన చేసుకోవాలన్నారు. సమావేశానికి ఎపి రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెవివి ప్రసాద్ అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో మేధావుల ఫోరం అధ్యక్షులు నేతి మహేశ్వరరావు, ఆచార్య రంగా కిసాన్ సంస్థ జిల్లా ప్రధాన కార్యదర్శి చుంచు శేషయ్య, కిసాన్ కాంగ్రెసు జిల్లా అధ్యక్షులు దేవరపల్లి సుబ్బారెడ్డి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జి.ఈశ్వరయ్య, కౌలు రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు జమలయ్య, సిపిఐ ప్రకాశం జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.వెంకట్రావు, ఎపి రైతుసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డే హనుమారెడ్డి, సుబాబుల్, జామాయిల్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కె వీరారెడ్డి, ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లెనిన్ బాబు, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదరుఁశలు రాజేంద్ర, శివారెడ్డి, మహిళాసమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు జయలక్ష్మి, సిపిఐ ఒంగోలు నగర కార్యదర్శి పివిఆర్ చౌదరి, ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

గుండ్లకమ్మ ప్రాజెక్టును పరిశీలిస్తున్న నాయకులు

బస్సు యాత్రకు ఘనస్వాగతం

ఒంగోలు చేరుకున్న సిపిఐ బస్సు యాత్రకు ఒంగోలు, కర్నూలు రోడ్డు ఫ్లైఓవర్ జంక్షన్‌లో సిపిఐ శ్రేణులు ఘనంగా స్వాగతం పలికారు. అక్కడ నుంచి నగరంలో ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో సిపిఐ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మద్దిపాడు: మండల పరిధిలోని గుండ్లకమ్మ జలాశయాన్ని సిపిఐ రాష్ట్ర సమితి బంద సభ్యులు సందర్శించారు. సిపిఐ బస్సుయాత్ర కార్యక్రమం సోమవారం గుండ్లపల్లి గ్రోత్ సెంటర్ వద్దకు చేరుకోగానే సిపిఐ నాయకులు రైతు, ప్రజాసంఘాల నాయకులు కార్యకర్తలు స్వాగతం పలికారు. కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకష్ణ, కార్యదర్శి వర్గ సభ్యులు జి ఈశ్వరయ్య, ఏపి రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ప్రధాన కార్యదర్శి కేవివి ప్రసాద్ పాల్గొన్నారు.

వెలిగొండపై జగన్‌కు చిత్తశుద్ధి లేదు

మార్కాపురం: కేంద్రంలో నరేంద్రమోడీ, రాష్ట్రంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలను ప్రజలు వ్యతిరేకించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ విజ్ఞప్తి చేశారు. సిపిఐ బస్సు యాత్రలో భాగంగా సోమవారం ఆయన మార్కాపురం చేరుకున్నారు. సాయంత్రం స్థానిక అమ్మవారిశాల వీధిలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడారు. సిఎం జగన్‌కు కేసుల భయం పట్టుకుందన్నారు. రాష్ట్ర ప్రయోజనాల గురించి కేంద్రం వద్ద ప్రస్తావించడం లేదన్నారు. అత్యధికంగా ఎంపీలను గెలిపిస్తే ప్రత్యేక హోదా తెస్తానని జగన్ చెప్పారన్నారు. ఇప్పుడు దాని ఊసే లేదన్నారు. పోలవరం ప్రాజెక్టును పట్టించుకోవడం లేదన్నారు. కేవలం రెండు గ్రామాల నిర్వాసితులకే నిధులు ఇస్తామని చెప్పడం ఏమిటన్నారు. మిగిలిన గ్రామాల నిర్వాసితులే ఏమైపోవాలని ప్రశ్నించారు. వెలిగొండ ప్రాజెక్టులో 5 టిఎంసిల నీటిని విడుదల చేసి మమ అనిపించాలనే ఆలోచన మంచిది కాదని హితవు పలికారు. సభకు సిపిఐ మార్కాపురం ఏరియా కార్యదర్శి అందె నాసరయ్య అధ్యక్షత వహించగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ, సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జి.ఈశ్వరయ్య, ఎపి రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెవివి ప్రసాద్ మాట్లాడారు.